www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -321 గురువారం 26 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# మానవత్వాన్ని మంట కలిపారు

: కుమ్మెర ఘటనపై కేటీఆర్ ఆగ్రహం

చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని కేటీఆర్ డిమాండ్

సమాజం తలదించుకోవాల్సిన ఘటన జరిగిందన్న కేటీఆర్

నిందితులను కాపాడే ప్రయత్నం

సిగ్గుమాలిన చర్య అన్న కేటీఆర్



**ఫిబ్రవరి 25ప్రజావినికిడి**
తెలంగాణలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయని, సమాజం తలదించుకోవాల్సిన ఘటన కుమ్మెర జాతరలో జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుమ్మెర జాతరలో మృతి చెందిన చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుమ్మెర గ్రామస్థులు ధర్నా చేపట్టారు.ల

మిగతా 2లో.

# ఉగ్రవాద పోరులో అండగా ఉంటాం

హమాస్ దాడిని ఖండిస్తున్నాం,ఇజ్రాయిల్‌కు మద్దతుగా నిలుస్తాం

ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే లక్ష్యం

: ఆ దేశ పార్లమెంట్‌లో ప్రధాని మోడీ ప్రసంగం బహిష్కరించిన ప్రతిపక్షాలు



**జెరూసలేంఫిబ్రవరి 25ప్రజావినికిడి**
ఉగ్రవాద పోరులో అండగా ఉంటామనీ, ఇజ్రాయిల్‌పై 2023 అక్టోబర్‌లో హమాస్ చేసిన దాడిని ప్రధాని మోడీ ఖండించారు. హమాస్ దాడిని అనాగరిక చర్యగా విమర్శించారు. ఇజ్రాయిల్‌కు అండగా ఉంటామని చెప్పారు. రెండురోజుల పర్యటనలో భాగంగా బుధవారం ఆ దేశ పార్లమెంట్‌లో మోడీ ప్రసంగించారు. హమాస్ దాడి గురించి మాట్లాడుతూ ''మీ బాధను మేం అనుభవిస్తున్నాం. మీ బాధను పంచుకుంటాం. ప్రస్తుతం, భవిష్యత్‌లో కూడా ఇజ్రాయిల్‌పై పూర్తి నమ్మకంతో ధృఢంగా

మిగతా 2లో.

## సొంత భవనాల్లో రెవెన్యూ కార్యాలయాలు

తహసిల్, ఆర్డీవో కార్యాలయాల నిర్మాణం

అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్,**ఫిబ్రవరి 25ప్రజావినికిడి**
: రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్ ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు

మిగతా 2లో.


## 8వ తరగతి పాఠ్యాంశంలో 'న్యాయవవస్థలో అవినీతి'

పాఠ్యాంశంపై తీవ్రంగా స్పందించిన సుప్రీంకోర్టు

వెంటనే తొలగిస్తామని ప్రకటించిన కేంద్రం

న్యూఢిల్లీ,**ఫిబ్రవరి 25ప్రజావినికిడి**
ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాంశంలో 'న్యాయవవస్థలో అవినీతి' అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు సీరియస్ కావడంతో కేంద్రం వెంటనే స్పందించింది. పాఠ్యాంశం లోని

మిగతా 2లో.




# పింఛను పెంచేనా


బడ్జెట్‌లో కేటాయింపులు చేసే అవకాశం

ప్రస్తుత పింఛన్ రూ.2,016.. దివ్యాంగులకు 4,016

ఏడాదికి అవుతున్న మొత్తం వ్యయం రూ.11,400 కోట్లు

రూ.500 పెంచితే అదనంగా.. ఏటా సుమారు రూ.2500 కోట్లు అవసరం

విడతల వారీగా 'చేయూత' రూ.4 వేలకు పెంపు




2లో.

## ఎప్‌స్టీన్‌ను కలవడం తప్పే

రష్యన్ అమ్మాయిలతో సంబంధాలు నిజమే

అయినా తానెలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడలేదు

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ఆవేదన



2లో.

## సిఎం రేవంత్‌తో అడోబ్ సిఇవో శంతన్ భేటీ

హైదరాబాద్,**ఫిబ్రవరి 25ప్రజావినికిడి**
తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని అడోబ్ సీఈవో శంతను నారాయణ్ కలిశారు. హైదరాబాద్‌లో సీఎంతో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ బోర్డు సభ్యుడిగానూ శంతను కొనసాగుతున్న నేపథ్యంలో గ్లోబల్ ట్రెండ్స్, కొత్త అవకాశాలతో రేవంత్‌తో చర్చించారు. ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, గ్రీన్ ఎనర్జీ, ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై చర్చ జరిగింది. ఏఐని సమర్థంగా వినియోగించుకునే విషయంపై శంతను నారాయణ్‌తో రేవంత్ చర్చించారు.



## స్పీకర్ కోర్టులో మరో ఇద్దరి భవితవ్యం

కడియం, దానంలపై తుది విచారణ

-27,28 తేదీల్లో విచారణకు సిద్ధం

హైదరాబాద్,**ఫిబ్రవరి 25ప్రజావినికిడి**
తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల వ్యవహారం కీలక దశకు చేరుకొన్నది. ఇప్పటికే 8మంది విషయంలో స్పీకర్ స్పష్టమైన తీర్పును ఇచ్చారు. వీరు పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని స్పీకర్ తీర్పును ఇచ్చారు.



మిగతా 2లో.

## దేవాలయాలు మన సంస్కృతికి ప్రతీకలు: జగన్

నందిపల్లి గ్రామంలోని ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న జగన్

భక్తి మార్గం ద్వారా సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని వ్యాఖ్య

ఆలయ కమిటీని అభినందించిన జగన్



2లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం. తెలుగు దినపత్రిక



# ఉగ్రవాద పోరులో అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

భారత్ నిలుస్తుంది" అని మోడీ చెప్పారు. ప్రజలను చంపడాన్ని, ఉగ్రవాదాన్ని ఏ కారణమూ సమర్థించదని అన్నారు. "భారత్ కూడా ఉగ్రవాద బాధను భరించింది. 26/11 ముంబయి దాడుల్లో ఇజ్రాయిల్ పౌరులతో సహా అనేక మంది అమాయక ప్రజల ప్రాణాలను కోల్పోయిన సంఘటనలను మేం ఎల్లప్పుడు గుర్తుంచుకుంటాం. ఉగ్రవాదంపై సహనం లేని, రాజీలేని విధానాన్ని మేం కలిగి ఉన్నాం. ఇందులో ఎటువంటి ద్వంద్వ ప్రమాణాలూ లేవు" అని మోడీ తెలిపారు. శాంతి మార్గం ఎల్లప్పుడూ సులభం కాదని, కానీ ఈ ప్రాంతంలో చర్చలు, శాంతి, స్థిరత్వం కోసం ఇజ్రాయిల్‌తో ప్రపంచంతో పాటు భారత్ కలిసి ఉంటుందని మోడీ చెప్పారు.

ఈ ప్రాంతంలో శాంతికి యూఎన్ భద్రతా మండలి ఆమోదించిన గాజా శాంతి ఒప్పందం ఒక మార్గాన్ని అందిస్తుందని ఆయన తెలిపారు. భారత్‌లో యూదు ప్రజలు ఎలాంటి హింస, వివక్ష లేకుండా జీవిస్తున్నారని చెప్పారు. "భారత్‌లో యూదులు తమ విశ్వాసాలను కాపాడుకు న్నారు. సమాజంలో పూర్తిగా కలిసిపోయారు" అని మోడీ తెలిపారు. ప్రస్తుత అనిశ్చిత ప్రపంచంలో భారత్, ఇజ్రాయిల్ వంటి విశ్వసనీయ భాగస్వాముల మధ్య బలమైన రక్షణ భాగస్వామ్యం చాలా ముఖ్యమని కూడా మోడీ తెలిపారు. త్వరలోనే భారత్ ప్రపంచ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందనీ, మరోవైపు ఇజ్రాయిల్ ఆవిష్కరణ, సాంకేతిక రంగాలల్లో శక్తివంతమైన దేశమని చెప్పారు. భారత్, ఇజ్రాయిల్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యమని మోడీ అన్నారు. మోడీకి ఇజ్రాయిల్ పార్లమెంట్ 'స్పీకర్ ఆఫ్ ది నెస్సెట్ పతకం'ను ప్రదానం చేసింది. నెస్సెట్ అత్యున్నత గౌరవంగా భావించే ఈ పతకాన్ని భారత్-ఇజ్రాయిల్ మధ్య వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడానికి చేసిన అసాధరణ కృషికి గుర్తింపుగా ప్రదానం చేస్తున్నట్టు పార్లమెంట్ తెలిపింది.

**మోడీ ప్రసంగాన్ని బహిష్కరించిన ప్రతిపక్షాలు**

భారత ప్రధాని మోడీ పర్యటనకు ముందు ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో గందరగోళం చెలరేగింది. ఇజ్రాయిల్‌లోని ప్రతిపక్ష పార్టీలు నెస్సెట్ (ఇజ్రాయిల్ పార్లమెంట్)లో మోడీ ప్రసంగాన్ని బహిష్కరించాయి. నెస్సెట్ స్పీకర్ అమీర్ ఒహానా నిర్ణయంతో వివాదం ప్రారంభమైంది. నెతన్యాహు ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలను విస్మరిస్తోందని, దీనితో భారత ప్రధాని ప్రసంగానికి హాజరు కాకూడదని నిర్ణయించాయి. ప్రతిపక్షాల బహిష్కరణతో భారత ప్రధాని పర్యటన చుట్టూ అసౌకర్య వాతావరణాన్ని ఏర్పర్చింది. మోడీ ప్రసంగించే సమయంలో పార్లమెంటులో సగం సీట్లు ఖాళీగా ఉండటం ప్రతికూల సందేశాన్ని పంపినట్టయ్యింది. ఈ పరిస్థితిని నివారించడానికి ఉన్న సభ్యులను నిలబెట్టి మోడీ..మోడీ అంటూ నినాదాలు చేయించటం గమనార్హం.

**ఇజ్రాయిల్‌లో రెండోసారి పర్యటించిన మోడీ**

ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం "ఇజ్రాయిల్ , భారత్ మధ్య అద్భుతమైన పొత్తు ఉన్నది. మేం అన్ని రకాల సహకారాన్ని చర్చించబోతున్నాం" అని వివరించింది. గతేడాది ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ న్యూఢిల్లీ పర్యటన సందర్భంగా ఇజ్రాయిల్ , భారత్ పరస్పర వాణిజ్యాన్ని విస్తరించడానికి పెట్టుబడి ఒప్పందంపై సంతకం చేశాయి. 2023 అక్టోబర్‌లో ఇజ్రాయిల్‌పై హమాస్ దాడి అనాగరికమంటూ తీవ్రంగా ఖండించారు. గాజాలో ఇజ్రాయిల్ జరుపుతున్న మారణహోమంలో చిన్నారులు మహిళలుసహా 75 వేలమందికిపైగా ప్రాణాలు కోల్పోయినా, దాని గురించి తన ప్రసంగంలో మోడీ ప్రస్తావించకపోవడం గమనార్హం.

**ప్రధాని మోడీ అండగా నిలిచారు**

ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో సభ్యులు లేచి నిలబడి ఘనంగా స్వాగతం పలికారు. అంతకు ముందు పార్లమెంట్‌లోని అతిథుల పుస్తకంలో మోడీ సంతకం చేశారు. మోడీని పొగడ్తలో ముంచెత్తిన నెతన్యాహు, 'ప్రధాని మోడీ మనకు అండగా నిలిచారు.' ఇజ్రాయిల్‌కు మంచి మిత్రుడు అని వ్యాఖ్యానించారు. దాదాపు 150కోట్ల మంది ప్రజా శక్తి కలిగిన భారత్ మహత్తరమైన శక్తి కలిగిన దేశం. దానితో పోలిస్తే ఇజ్రాయిల్ చాలా చిన్నది, అయినా శక్తివంతమైనదే, మన రెండు దేశాల మధ్య పొత్తు మన వ్యక్తిగత శక్తుల కన్నా అనేక రెట్లు ఎక్కువ. మీరు మాతో నిలిచారు." అని నెతన్యాహు పార్లమెంట్ నుద్దేశించి మాట్లాడుతూ వ్యాఖ్యానించారు.

# ఎప్‌స్టీన్‌ను కలవడం తప్పే

## రష్యన్ అమ్మాయిలతో సంబంధాలు నిజమే

## అయినా తానెలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడలేదు

## మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ఆవేదన

న్యూయార్క్,**ఫిబ్రవరి 25ప్రజావినికిడి** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకులు బిల్ గేట్స్ మరోసారి వార్తల్లో నిలిచారు. అమెరికా కోర్టు ఇటీవల విడుదల చేసిన జెఫ్రీ ఎప్‌స్టీన్ పత్రాల్లో బిల్ గేట్స్ పేరు ఉండటం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ విషయమై ప్రపంచ టెక్ దిగ్గజం గేట్స్ మరోసారి స్పష్టత ఇచ్చారు. ఇప్పటికే ఎప్‌స్టీన్‌తో తనకున్న సంబంధాలపై స్పందించిన ఆయన.. తాజాగా ఆ రహస్య ఫైళ్ల గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా గేట్స్ ఫౌండేషన్ సిబ్బందికి క్షమాపణలు చెప్పారు. కానీ తాను ఏనాడూ చట్టవిరుద్ధ పనులు చేయలేదని పేర్కొన్నారు. లైంగిక నేరగాడు ఎప్‌స్టీన్‌తో గతంలో తనకున్న సంబంధాలపై స్పందిస్తూ గేట్స్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తన దాతృత్వ సంస్థ 'బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్' ఉద్యోగులతో నిర్వహించిన ఒక ప్రత్యేక భేటీ సందర్భంగా.. ఈ అంశంపై బహిరంగంగా క్షమాపణలు చెప్పారు. ఎప్‌స్టీన్‌తో సమయం గడపడం తన జీవితంలో చేసిన అతిపెద్ద తప్పు అని ఆయన అంగీకరించారు. అలాగే రష్యన్ అమ్మాయిలతో సంబంధాలున్నాయంటూ తనపై వస్తోన్న ఆరోపణలపైనా గేట్స్ స్పష్టతనిచ్చారు. ఈ సమావేశంలో గేట్స్ తన తప్పును ఒప్పుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారని వాల్ స్ట్రీట్ జర్నల్ తన కథనంలో రాసుకొచ్చింది. ఇక.. ఎప్‌స్టీన్‌తో తన సంబంధాలపై గేట్స్ ప్రస్తావిస్తూ.. 2011-14 మధ్య కాలంలో ఎప్‌స్టీన్‌ను పలుమార్లు కలిసినట్టు అంగీకరించారు. అయితే.. ఆ సమయంలో అతడికున్న క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్ గురించి అంత లోతుగా తనకు తెలియదన్నారు. తన మాజీ భార్య మెలిండా గేట్స్ మొదటి నుంచీ ఎప్‌స్టీన్ విషయంలో తనను హెచ్చరించిందని.. ఆ విషయంలో మెలిండాకు క్రెడిట్ ఇవ్వాల్సిందేనని పేర్కొన్నారు గేట్స్. ప్రస్తుతం జరుగుతున్న చర్చలను బట్టిచూస్తే.. నాడు తాను చేసిన పొరపాటు నేడు వందల రెట్లు పెద్దదిగా కనిపిస్తోందని ఆయన ఆవేదన చెందారు. 'ఎప్‌స్టీన్‌తో సమయం గడపడం నాడు నేను చేసిన అతిపెద్ద తప్పు. గేట్స్ ఫౌండేషన్ కార్య నిర్వాహకులను అతడి సమావేశాలకు తీసుకురావడమూ తప్పే. నా పొరపాటు వల్ల ఈ వివాదంలో ఇరుక్కున్న ప్రతి ఒక్కరికీ నేను క్షమాపణలు చెబుతున్నాను. మా ఫౌండేషన్ విలువలకు, లక్ష్యాలకు ఇది పూర్తిగా విరుద్ధం' అని గేట్స్ చెప్పినట్టు తెలిపింది. ఫౌండేషన్ ప్రతిష్ఠ చాలా సున్నితమైనదని.. ఇలాంటి సంఘటనలు తమతో కలిసి పనిచేసే ప్రజల నిర్ణయంపై తీవ్ర ప్రభావం చూపుతాయని టెక్ దిగ్గజం ఆందోళన వ్యక్తం చేశారని అందులో పేర్కొంది. అమెరికా న్యాయ శాఖ ఇటీవల విడుదల చేసిన పత్రాల్లో.. ఎప్‌స్టీన్ రాసిన కొన్ని ఇ-మెయిల్ డ్రాఫ్టులు వెలుగులోకి వచ్చాయి. అందులో బిల్ గేట్స్‌కు డ్రగ్స్ సరఫరా చేయడం సహా రష్యన్ అమ్మాయిలతో సంబంధాలు ఏర్పాటు చేసేందుకు తాను సహకరించానని ఎప్‌స్టీన్ పేర్కొన్నాడు. ఈ ఆరోపణలను నాటి నుంచీ గేట్స్ ఖండిస్తూనే ఉన్నారు. తాను ఎలాంటి చట్టవిరుద్ధమైన పనులు చేయలేదని స్పష్టం చేశారు. ఆ ఫొటోల్లో తన పక్కన ఉన్న మహిళలు ఎప్‌స్టీన్ సహాయకులు మాత్రమేనని.. కావాలనే వారి ముఖాలకు మాస్క్ వేశారన్నారు. అలాగే ఎప్‌స్టీన్ వేధింపులకు గురైన బాధితులతో తాను ఏనాడూ సమయం కేటాయించలేదని గేట్స్ చెప్పుకొచ్చారు.

# సొంత భవనాల్లో రెవెన్యూ కార్యాలయాలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార & పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొదటి దశలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే రెండవ విడతలో శిధిలావస్థలో ఉన్న 170 ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలను నిర్మిస్తామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు.

బుధవారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిధిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు.

ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు.



తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు. అలాగే ప్రజలకు దూరంగా కలక్టరేట్‌లను నిర్మించి నిర్వహణను గాలికివదిలేశారని విమర్శించారు.

స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్-మల్కాజిగిరి, పఠాన్ చెరువులలో భవనాలకు శంకుస్థాపన పూర్తయ్యిందని, గచ్చిబౌలిలో నిర్మాణ పనులు తుది దశలో ఉండి మరికొద్ది నెలల్లో ప్రారంభానికి సిద్ధమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను ఆధునీకీకరించి, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.

# దేవాలయాలు మన సంస్కృతికి ప్రతీకలు: జగన్

కడప **ఫిబ్రవరి 25ప్రజావినికిడి**

కడప జిల్లా వేంపల్లె మండలం నందిపల్లి గ్రామంలోని నందీశ్వర ఆలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో వైసీపీ అధినేత జగన్ పాల్గొన్నారు. శివ నామస్మరణతో మారుమోగుతున్న ఆలయ ప్రాంగణంలో జగన్ సంప్రదాయ దుస్తులు ధరించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన హోమాలు, ప్రత్యేక అభిషేకాల్లో ఆయన భక్తిశ్రద్ధలతో పాలుపంచుకున్నారు. అనంతరం అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, వేదాశీర్వచనం గావించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... దేవాలయాలు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. "భక్తి మార్గం ద్వారానే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాల పునర్నిర్మాణం జరగడం వల్ల ఆధ్యాత్మిక చైతన్యం మరింత విస్తరిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. నందిపల్లిలో ఈ మహోత్సవాన్ని ఒక పండగలా నిర్వహించడం గ్రామ ప్రజల ఐక్యతకు నిదర్శనమని ఆయన ప్రశంసించారు. కుంభాభిషేక మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డిని, ఇతర సభ్యులను జగన్ ప్రత్యేకంగా అభినందించారు. నందీశ్వర స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో విరాజిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# తొలి విడతలో పింఛన్‌ను రూ.500 పెంచాలన్న యోచన

**హైదరాబాద్ఫిబ్రవరి 25ప్రజావినికిడి**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేయూత పథకం కింద ఇస్తున్న పింఛన్‌ను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా.. పింఛను మొత్తాన్ని విడతల వారీగా పెంచాలన్న అభిప్రాయంతో ఉంది. ప్రస్తుతం చేయూత పథకం ద్వారా వృద్ధులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ రోగులు, డయాలసిస్ రోగులు, చేనేత, గీత కార్మికులు, బీడీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2016 చొప్పున, దివ్యాంగులకు రూ.4016 చొప్పున పింఛను ఇస్తోంది. కానీ, ఎన్నికల సమయంలో చేయూత పింఛన్‌ను రూ.4 వేలకు, దివ్యాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం వంటి హామీలను అమలులోకి తెచ్చిన రేవంత్‌రెడ్డి సర్కారు.. ఇప్పుడు పింఛన్ల పెంపుపై దృష్టి సారించింది. అయితే ఈ హామీని కొంతకాలం ఆగాక నెరవేర్చడమా? లేదంటే ఇప్పటి నుంచే విడతల వారీగా పింఛను పెంచుతూ వెళ్లడమా? అని ఉన్నత స్థాయిలో చర్చ జరిగినట్లు సమాచారం. విడతలవారీగా పెంచితే.. తొలి విడతలో రూ.500 పెంచాలన్న అభిప్రాయంతో ప్రభుత్వం ఉందని తెలుస్తోంది.

2024 సామాజిక సర్వే లెక్కల ప్రకారం ప్రస్తుతం 42.7 లక్షల మందికి పింఛను అందుతోంది. ఇందుకోసం ప్రతి నెలా రూ.950 కోట్ల వరకు ఖర్చవుతోంది. ఈ పింఛన్‌ను ప్రస్తుతానికి రూ.500 చొప్పున పెంచితే.. నెలకు సుమారు రూ.210 కోట్లు అదనంగా అవసరమవుతాయి. అంటే ఏడాదికి రూ.2500 కోట్లకు పైగా భారం ప్రభుత్వంపై పడనుంది. దీనిపై తుది నిర్ణయానికి వచ్చాక బడ్జెట్‌లో కూడా ప్రస్తావించే అవకాశాలున్నాయి. తొలి విడతలో పెంచాలని భావిస్తున్న మొత్తాన్ని కూడా కలిపి బడ్జెట్‌లో కేటాయింపులు చేయన్నుట్లు తెలుస్తోంది. కాగా, దివ్యాంగుల పింఛను పొందేవారు తక్కువ సంఖ్యలోనే ఉన్నారని, వీటి వరకు కొంత ఎక్కువ మొత్తం పెంచాలన్న విజ్ఞప్తులు కూడా ఉన్నాయి. అయితే అందరికీ ఒకే విధంగా, సమ స్థాయిలోనే పెంచాలని ప్రభుత్వం ప్రాథమికంగా ఒక అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం.

# 8వ తరగతి పాఠ్యాంశంలో 'న్యాయవవస్థలో అవినీతి'

(మొదటి పేజీ తరువాయి)

భాగాలను తొలగించేందుకు నిర్ణయించింది. పాఠ్యాంశంలో ఆవిధంగా వచ్చి ఉండాల్సింది కాదని, దీనికి బదులు స్ఫూర్తిదాయకమైన విషయాలను రాసి ఉండాల్సిందని కేంద్రం అభిప్రాయపడినట్టు ఉన్నత స్థాయి వర్గాలు తెలిపాయి. ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి పాఠ్యాంశంలో న్యాయవ్యవస్థలో అవినీతి అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు బుధవారంనాడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారం న్యాయవాదులు, న్యాయమూర్తులందరినీ కలవరానికి గురి చేసిందని, న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే ఊరుకునేది లేదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. 'కొన్ని రోజులు ఆగండి. దీనిపై నేను సుమోటోగా విచారణ చేపడతాను' అని తెలిపారు. న్యాయవ్యవస్థలో అవినీతి గురించి 8వ తరగతి విద్యార్థులకు ఎన్‌సీఈఆర్‌టీ బోధిస్తోందని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టు దృష్టికి తెచ్చారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సహా రాజకీయ నేతలు పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతుంటే ప్రభుత్వాలు ఎందుకు దాచిపెడుతున్నాయని ప్రశ్నించారు. ఎంపిక చేసి మరీ న్యాయవ్యవస్థనే నిలదీస్తున్నట్టు కనిపిస్తోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి సైతం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్‌సీఈఆర్‌టీ ఇటీవల న్యాయవ్యవస్థ అనే అధ్యాయాన్ని విస్తరించింది. న్యాయవ్యవస్థలో ఉన్న అవినీతి అంశాన్ని తొలిసారిగా ప్రవేశపెట్టింది. విద్యార్థులు కేవలం సిద్ధాంత పరమైన అవగాహనకే పరిమితం కారాదని, వ్యవస్థలోని సవాళ్లు, లోపాలు, వాస్తవ పరిస్థితుల గురించి కూడా తెలుసుకోవాలనే లక్ష్యంతో ఈ మార్పులు చేసినట్టు చెబుతోంది. లక్షలాది కేసులు, విచారణలో జరుగుతున్న జాప్యం వంటి అంశాలను పాఠ్యాంశంలో ప్రస్తావించింది. అయితే పాఠ్యాంశంలో తాజా మార్పుల వల్ల చిన్నారులలో న్యాయవ్యవస్థపై ప్రతికూల భావన పెరగవచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# మానవత్వాన్ని మంట కలిపారు

మహబూబ్‌నగర్**ఫిబ్రవరి 25ప్రజావినికిడి**

నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో కుల వివక్ష కారణంగా రెండు నెలల పసిపాప మృతిచెందిన ఘటనపై నాగర్‌కర్నూల్‌లో జరుగుతున్న ధర్నా శిబిరానికి పలు రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మద్దతు తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్), ఎమ్మెల్సీ గోరంటి వెంకన్న, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ తదితరులు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెరలో మాటలకందని మహా విషాదం చోటు చేసుకుందని, సభ్య సమాజం తలదించుకునేలా పెత్తందార్ల వ్యవహార శైలి ఉందని అన్నారు. గుండెలు అవిసిపోయేలా హృదయవిధారకమైన ఘటన జరిగినప్పటికీ పోలీసులు నిందితులను అరెస్టు చేయకపోవడం అప్రజాస్వామికమని తెలిపారు.

పేదలు దర్శనానికి వెళితే మరణ శాసనం లిక్కించిన పెత్తందారులను జైళ్లకు పంపాల్సిందేనన్నారు. ఇలాంటి అమానవీయ ఘటనలు జరిగినప్పుడు పోలీసులు సుమోటోగా కేసును స్వీకరించాల్సింది పోయి బాధితులు దరఖాస్తు పెట్టినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పసిపాపకు పాలు పట్టాల్సిన తల్లి కన్నీరు పెట్టుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడి దర్శనానికి వెళ్లిన వారిని కులం పేరుతో అడ్డుకుని దాడి చేయడమే కాకుండా, బాధితులపైనే ఎదురు కేసులు పెట్టడం దారుణమన్నారు. రాష్ట్రంలో పాలకులు రాజ్యాంగాన్ని సైతం ఖననం చేశారని, పోలీసులు అధికార పార్టీకి కొమ్ముకాస్తూ సామాన్యులకు న్యాయం దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పసికందు మృతికి కారణమైన ఎనిమిది మంది నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, బాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారంతో పాటు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**ఉద్యమాల పురటి గడ్డలో ఇలాంటి ఘటన దారుణం : గోరటి వెంకన్న**

ప్రముఖ నాయకులు, మాజీ మంత్రి మహేంద్రనాథ్‌తో పాటు అనేక ఉద్యమకారులకు పురుడు పోసుకున్న ఈ నేలలో పసికూనను పొట్టన పెట్టుకోవడం దారుణమని ఎమ్మెల్సీ, ప్రముఖ కవి, ప్రజావాగ్గేయకారుడు గోరటి వెంకన్న అన్నారు. ప్రభుత్వాలు వస్తుంటాయి.. పోతుంటాయి.. పాలకులు ఎవరైనా సామాజిక బాధ్యతను విస్మరించరాదన్నారు. దోషులను అరెస్టు చేసి సామాజిక న్యాయాన్ని కాపాడే విధానం ఇక్కడినుండే ప్రారంభం కావాలని తెలిపారు. ఉద్యమాల చిరునామాగా నిలిచే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఇలాంటి ఘటనలు జరగడం దారుణమని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

**పసికందు మరణంపై సీఎం స్పందించాలి : భూపాల్**

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ మాట్లాడుతూ.. ప్రపంచం నివ్వెర పోయేలా పోలీసులు, అధికార పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ జిల్లా వాసిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి పసిపాప మరణంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి దోషులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హత్యా నేరంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్, మర్రి జనార్దన్ రెడ్డి, అంతటి కాశన్న, బీఎస్పీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# స్పీకర్ కోర్టులో మరో ఇద్దరి భవితవ్యం

(మొదటి పేజీ తరువాయి)


ఇప్పుడు మరో ఇద్దరు ఎమ్మెల్యేల వ్యవహారాన్ని తేల్చబోతున్నారు. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం దాఖలైన అనర్హత పిటిషన్లపై విచారణ జరిపేందుకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఈ నెల 27, 28 తేదీల్లో పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న దానం నాగేందర్, కడియం శ్రీహరి విచారణకు తమ వాదనలను వినిపించడంతోపాటు సాక్ష్యాధారాలను సమర్పించాల్సి ఉంటుందని షెడ్యూల్‌లో పేర్కొన్నారు. స్పీకర్ నేతృత్వంలోని ట్రిబ్యునల్ ఎదుట పిటిషనర్ల తరఫు న్యాయవాదులు అడిగే ప్రశ్నలకు దానం, కడియం సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరలేదని నిరూపించుకోవడానికి అవసరమైన ఆధారాలను సమర్పించాల్సి ఉంటుంది. గత నెల 18న ఈ కేసులో పిటిషనర్ పాడి కౌశిక్‌రెడ్డిని దానం నాగేందర్ తరఫు న్యాయవాదులు ప్రశ్నించారు. 19న కడియం తరఫు లాయర్లు వివేకానందగౌడ్‌ను ప్రశ్నించారు. స్పీకర్ జారీచేసిన విచారణ షెడ్యూల్ ప్రకారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 27వ తేదీన ఉదయం 11:00 గంటలకు విచారణ ఉంటుంది. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై మధ్యాహ్నం 12:00 గంటలకు విచారణ చేపడుతారు. 28వ తేదీన ఉదయం 11:00 గంటలకు బీఆర్ఎస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానందగౌడ్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఉంటుంది. ప్రతివాది స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తరఫున సాక్ష్యాధారాలను సేకరిస్తారు.

# మీరు సీజ్ చేస్తే.. మేము తొలగిస్తాం..

**మున్సిపల్ చట్టామంటే లెక్కచేయని అక్రమ నిర్మాణదారుడు..**

**కవాడిగూడ సర్కిల్లో అక్రమ నిర్మాణాలు అధికారులకే సవాల్..**

**గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జిహెచ్ఎంసి చట్టానికి తూట్లు..**







**ప్రజావినికిడి,(ముషీరాబాద్):**
కవాడిగూడ సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి అక్రమాలు రాజమేలుతున్నాయి. అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకున్న మూడునాళ్ళ ముచ్చటగానే మిగులుతున్నాయిరాజకీయ నాయకుల అండదండతో సీజ్ చేసిన భవనాల సీజ్ తొలగించి యదేచ్ఛగా నిర్మాణ పనులు చేసి రంగులు వేస్తున్న పట్టించుకునే నాధుడే లేకుండా పోయారు. ముందుగానే లంచాలు తీసుకొని అధికారులు మౌనం వహిస్తున్నారని స్థానికుల ఆరోపిస్తున్నారు. సీజ్ చేసిన భవనాలలో యదేచ్ఛగా నిర్మాణ పనులు జరుగుతూ గృహప్రవేశాలు చేసుకుంటూ, వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. అంటే అధికారులు అంతర్గత ఒప్పందాలు చేసుకొని జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొట్టడం ఒక వంతు అయితే జిహెచ్ఎంసి నియమనిబంధనలు అంటే ఇంత అలుసా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమంటే అక్రమ నిర్మాణదారులకు లెక్క లేదా దీనిని బట్టి చూస్తే అధికారులు జిహెచ్ఎంసిని పూర్తిగా అబాసు పాలు చేస్తున్నారు. అశోక్ నగర్ రహదారిపై పిల్లర్ నంబర్ పి 22 వద్ద రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని అక్రమ సెల్లార్,అక్రమ అంతస్తులతో భారీ కమర్షియల్ నిర్మాణం చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. అధికారులు సీజ్ చేసిన అక్రమ నిర్మాణదారుడు లెక్క చేయలేదంటే స్థానిక మాజీ ప్రజాప్రతినిధుల హస్తం ఉందని, వెంటనే మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించినందుకు అక్రమ నిర్మాణదారులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ చట్టాలు అంటే ప్రతి ఒక్కరు గౌరవించి ఆచరించాలి తప్ప ఇలా ఉల్లంఘించకూడదని అధికారులు కఠినంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.

## అందరం ఒక్కటై చట్టం కోసం స్వరం ఎత్తాలి..

### షాద్ నగర్ సీనియర్ న్యాయవాది కంచి రాజగోపాల్..

### అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ పై మీడియాతో "కంచి"



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
న్యాయవాది రక్షితుడైతే న్యాయం రక్షితమవుతుంది.. న్యాయం రక్షితమైతే ప్రజాస్వామ్యం రక్షితమవుతుందనీ షాద్ నగర్ సీనియర్ న్యాయవాది కంచి రాజగోపాల్ స్పష్టం చేశారు.బుధవారం షాద్ నగర్ కోర్టు వద్ద అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ పాదయాత్ర సందర్భంగా ఆయన మీడియాతో కాసేపు మాట్లాడారు.ఈ సందర్భంగా కొన్ని కీలక విషయాలను ఆయన మీడియాతో పంచుకున్నారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ఎందుకు అవసరం? మొదటిగా భయరహిత వాదన కోసం అని న్యాయవాది భయపడకుండా వాదించాలనీ, రెండవది కోర్టు అధికారిగా చట్టబద్ధ రక్షణ కోసమని ఆయన అభిప్రాయపడ్డారు. మూడవది ప్రజల న్యాయవ్యవస్థపై విశ్వాసం నిలుపుట కోసమని నాలుగవది బెదిరింపులు, ఒత్తిడులను నివారించడానికనీ అడ్వకేట్ ప్రొడక్షన్ యాక్ట్ తద్వార ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.ఈ చట్టంలో న్యాయవాదిపై దాడి జరిగిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు,కఠిన శిక్షలు,విధుల నిర్వహణలో రక్షణ,తప్పుడు కేసుల నుండి రక్షణ,పరిహారం మరియు ఫాస్ట్ ట్రాక్ విచారణ ఉండాలనీ, న్యాయవాదిని అడ్డుకోవడం అంటే న్యాయాన్ని అడ్డుకోవడమే అని చట్టం స్పష్టంగా చెప్పాలన్న ఆలోచనలను కంచి రాజగోపాల్ మీడియాకు వివరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జి) వృత్తి స్వేచ్ఛను ఇస్తుందనీ ఆర్టికల్ 21 జీవన గౌరవ హక్కును ఇస్తుందన్నారు.ఈ హక్కులు న్యాయవాదులకు కూడా వర్తిస్తాయన్నారు. మేము ప్రత్యేక హక్కులు అడగడం లేదనీ చట్టానికి మించిన రక్షణ కోరడం లేదన్నారు.మేము కోరేది చట్టబద్ధ రక్షణ మాత్రమే అని పేర్కొన్నారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ న్యాయవాదుల కోసమే కాదు ప్రజాస్వామ్య రక్షణ కోసం అవసరం అని అన్నారు.న్యాయం భయంతో నిలవదనీ భయంతో వాదించే బార్ ఉంటే స్వతంత్ర న్యాయవ్యవస్థ ఉండదన్నారు. అందరం ఒక్కటై ఈ చట్టం కోసం స్వరం ఎత్తాలనీ పునరుద్ఘాటించారు.న్యాయవాది రక్షితుడైతే న్యాయం రక్షితమవుతుందనీ న్యాయం రక్షితమైతే ప్రజాస్వామ్యం రక్షితమవుతుందనీ ఆయన బల్ల గుద్ది చెప్పారు.

### మాజీ ఎమ్మెల్యే బక్కని ఆశీస్సులు పొందిన

## మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రాజకీయాలకు అతీతంగా ప్రముఖులను కలుసుకొని ఆశీర్వాదాలు తీసుకుంటున్నారు. షాద్ నగర్ పట్టణ నూతన మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్.. ఇటీవల షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన అగ్గనూర్ బస్వం షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు.అన్న ఆశీర్వదించండి మీ సహాయ సహకారాలు సూచన సలహాలు ఎల్లవేళలా తన పాలకవర్గానికి రాజకీయాలకు అతీతంగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు.షాద్ నగర్ మున్సిపల్ చైర్మెన్ అగ్గనూర్ బస్వంను మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు శాలువా కప్పి సత్కరించారు. అలాగే కౌన్సిలర్లు మురళి మోహన్ అప్పి,పెంటయ్య లను కూడా సన్మానించారు.

## ఇందిరమ్మ ఇండ్లతో.. నెరవేరిన నిరుపేదల సొంతింటి కల









**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల సొంతింటి కల నెరవేరిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలం బండకుంట, ధన్సింగ్ తాండలలో ఇందిరమ్మ ఇండ్లను ఆయన బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సర్పంచిల సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ,పార్టీ మండల అధ్యక్షుడు జంగ నర్సింహులు యాదవ్,సీ డీ తాండ సర్పంచి ముడావత్ గబ్రు, మాజీ సర్పంచి రాజు నాయక్, ఉప సర్పంచి రవీందర్ నాయక్, నర్సప్పగూడ మాజీ సర్పంచి కావాలి కృష్ణ, మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి, దేపల్లి కుమార్ గౌడ్, బీసీ సంగం మండల అధ్యక్షుడు తోట మహేందర్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనునాయక్, నేతలు తులసీరామ్ నాయక్,రవీందర్ నాయక్,విజయ్ నాయక్,రవీందర్ గౌడ్,జింకల జంగయ్య, జ్ఞానేశ్వర్, వెంకటేష్ గౌడ్, శ్రీను నాయక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణంపై నుండి పడి వ్యక్తి మృతి

### కేసు నమోదు చేసిన వారసిగూడ పోలీసులు



**ప్రజావినికిడి (సికింద్రాబాద్):**
అక్రమ నిర్మాణం పై నుండి జారిపడి ఓ కార్మికుడు మృతి చెందిన సంఘటన వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం నాలుగవ అంతస్తులో గోవా కట్టెలు తొలగిస్తుండగా బశెట్టి రాజు (41) కాలుజారి కింద పడ్డట్టు తెలిపారు. అయితే కార్మికునికి రక్షణ కిట్ ఇవ్వలేదా.? సేఫ్టీ చర్యలు తీసుకోకుండా ఎలా నిర్మాణ పనులు చేపిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థానానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుని సోదరుడు ఫిర్యాదు మేరకు ఎస్సై రామచంద్ర రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజేందర్ గౌడ్ తెలిపారు.

# ప్రతిభ చాటుకో.. నగదు అందుకో..

**ఇంటర్ విద్యార్థులకు కాంగ్రెస్ యువ నాయకుడు కేకే కృష్ణ బంపర్ ఆఫర్..**

**ప్రథమ శ్రేణి విద్యార్థికి రూ.21వేలు..**

**ద్వితీయ శ్రేణి విద్యార్థికి రూ.15 వేలు నగదు చెల్లింపు..**

**ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే ఈ అవకాశం**

**మరోసారి ఔదార్యాన్ని చాటిన కేకే..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
సేవా కార్యక్రమాలలో వేగంగా ముందడుగు వేస్తూ..అక్షర యాత్రికులకు అండగా నిలుస్తూ.. సేవా కార్యక్రమాల దిశగా ఇంతింతై.. వటుడింతై..అన్న రీతిలో ఎదుగుతున్న కాంగ్రెస్ యువ నాయకుడు కేకే కృష్ణ మరోసారి ఔదార్యాన్ని చాటారు. ఇంటర్మీడియట్లో అసెంబ్లీ పరిధిలో ప్రథమ శ్రేణిలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థికి రూ. 21వేలు,ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.15 వేలు నగదు పురస్కారాలు అందించనున్నట్లు వెల్లడించారు. గతంలో బస్టాండ్ నిర్మాణంతో పాటు, పాఠశాలలకు స్పీకర్లు, విద్యార్థులకు నోటుబుక్కులు, పుస్తకాలు, బ్యాగులు, ఇతరత్రా నిరుపేదలకు కష్టసుఖాల్లో సాయాలు అందించిన ఈ యువ నాయకుడు మరోసారి ఇంటర్మీడియట్ విద్యార్థులను ఉన్నత చదువులకు ప్రోత్సహించే దిశగా మరో అడుగు ముందుకు వేశారు. ఈ క్రమంలో ఫలితాలు వెల్లడైన వెంటనే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ నగదు పురస్కారాలను అందజేస్తానని వివరించారు. యువ నాయకుడు నిర్ణయం పట్ల కాంగ్రెస్ నాయకులతో పాటు,విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**అక్షరానికి ప్రోత్సాహం అవసరం.. : కేకే కృష్ణ**

అక్షరాన్ని ప్రోత్సహించడం ఎంతో అవసరమని యువ కాంగ్రెస్ నాయకుడు కేకే కృష్ణ అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల మీద ఆధారపడి బ్రతుకుతున్నారని, తాను ఇచ్చే నగదు మొత్తం వారికి ఉన్నత చదువుల దిశగా ఎంతో కొంత ఉపకరిస్తుందని నమ్ముతున్నానని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్య కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. అదేవిధంగా స్థానికంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం జూనియర్ కళాశాల భవనం నిర్మించడం, ముఖ్యమంత్రి ద్వారా ఏకీకృత పాఠశాల నిర్మాణం, మొగిలిగిద్ద పాఠశాల అభివృద్ధి తదితర కార్యక్రమాలు చేపడుతున్నట్లు గుర్తు చేశారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలంటే దాతల ప్రోత్సాహం అవసరం అని, అందుకే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కు అపూర్వకు ఏడు అవార్డులు

**డాక్టర్ ఈఎస్ సూర్యనారాయణ మాస్టర్**




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ గత ఆరు నెలలో నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాలకు ఏడు అవార్డులు వచ్చాయని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ అధక్ష్యుడు డాక్టర్ ఈఎస్ సూర్యనారాయణ మాస్టర్ తెలిపారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేరకులు సమావేశంలో వారు మాట్లాడుతూ, వంద మెడికల్ ప్లాంటేషన్, వంద మంది కవుల సన్మాన కార్యక్రమం,70 మంది ఫిజియోథెరపీల సత్కారం,స్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ కిడ్స్,నిరు పేదలకు అన్నదానం, వస్త్రదానం,నగదు, ఆర్థిక సహాయం అందించిన సందర్భంగా లయన్స్ డిస్ట్రిక్ 320ఎ రీజియన్ చైర్ పర్సన్ రఘుపతి రెడ్డి చేతుల మీదుగా ఏడు అవార్డులను అందుకున్నట్టు పేర్కొన్నారు.అదే విధంగా సూర్యతేజ సుప్రాంత్ మాస్టర్కు కల్చరల్ బెస్ట్ కోరియో గ్రాఫర్ అవార్డ్ అందుకున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, కోటేశ్వర్ రావు, ఉమా శంకర్ రెడ్డి తదతురులు పాల్గొన్నారు.

## వెస్ట్రన్ డిజిటల్ 100 టిబి ప్లస్ రోడ్మ్యాప్తో ఏఐ డేటా వృద్ధికి బలమైన అడుగు

**ప్రజావినికిడి, (హైదరాబాద్ ):** వెస్ట్రన్ డిజిటల్ ఏఐ ఆధారిత పేలుడు డేటా వృద్ధిని ఎదుర్కొనేందుకు ప్రపంచంలోనే అత్యధిక సామర్థ్యం గల 40 టిబి అల్ట్రా ఎస్ఎంఆర్ హెచ్ డి డి ను ప్రకటించింది. 2026 రెండో అర్ధభాగంలో వాల్యూమ్ ఉత్పత్తి ప్రారంభించనున్న సంస్థ,60 టిబి వరకు ఈ పిఎంఆర్ విస్తరణతో పాటు 2029 నాటికి 100 టిబి వరకు హెచ్ఏఎంఆర్ స్కేలింగ్ లక్ష్యంగా పెట్టుకుంది.అదనంగా,2ఎక్స్ బ్యాండ్విడ్త్ అందించే ఐ బాండ్ విడ్త్ డ్రైవ్ టెక్నాలజీ,2ఎక్స్ ×/రా పనితీరు కలిగిన డ్యూయల్ పి వోట్ డిజైన్, తక్కువ పవర్ వినియోగించే హెచ్ డి డి లను పరిచయం చేసింది.ఈ ఆవిష్కరణలు హైపర్స్కేల్ ఎంటర్ప్రైజ్ కస్టమర్లకు సమర్థవంతమైన, స్కేలబుల్ నిల్వ పరిష్కారాలను అందించనున్నాయనీ పేర్కొంది.

# విలేకరులు కావలెను

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

షాద్ నగర్ నియోజకవర్గంలో ప్రజావినికిడి దినపత్రికలో పనిచేయడానికి అర్ సి ఇన్చార్జిషాద్ నగర్ టౌన్ రిపోర్టర్ మండలల వారీగా రిపోర్టర్ లు కావలెను..

ఆసక్తి కలవారు ఈ నెంబర్ కు కాల్ చేయగలరు.
8978701613. 7013016545


# పసి బిడ్డను హత్య చేసిన అగ్రకుల దురహంకారులను కఠినంగా శిక్షించాలి..

**మల్లేశ్వరపు రాజేశ్వరి : తెలంగాణ రజక మహిళా సంఘం వ్యవస్థాపాక అధ్యక్షురాలు..**





**ప్రజావినికిడి,(మెట్టుగూడ):** తెలంగాణ రాష్ట్ర రజక మహిళా సంఘం ఫౌండర్ చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.పసి బిడ్డను హత్య చేసిన అగ్రకుల దురహంకారులను కఠినంగా శిక్షించాలిహంతకులందరిని తక్షణమే రిమాండ్ చేయాలనీ తెలంగాణ రాష్ట్రం మహిళా సంఘం ఫౌండర్ చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశార వ్యక్తం చేశారు రా ఎన్ని ప్రభుత్వాలు మారినా రజకులకు రక్షణ కరువైంది దొరలు దోచుకున్నారు. రెడ్డిలు అహంకార ప్రదర్శన చేస్తున్నారు. ఇప్పటికైనా రజక లకు రక్షణ చట్టం కావాలి మరి రేవంత్ రెడ్డి కి హలో రజకులపై చిన్నచూపు ఎలాచిన్న చూ పు ఎలా.? నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత క్రూరంగా అమానవీయంగా కాలితో తన్ని హత్య చేసిన ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులు శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రెడ్డి సతీష్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి కన్నిరెడ్డి తుకారం రెడ్డి మరికొందరిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంతోపాటు హత్యా నేరం కింద కేసు నమోదు చేసి 8 హంతకులలను 24 గంటల లోపు తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ ఘటన సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా మానవత్వాన్ని మంటగలిపే విధంగా ఉందన్నారు. సంఘటన ఈ నెల 18న జరిగితే పోలీసులు బాధితులే అగ్రకుల పెత్తందారులపైన దాడి చేసినట్లుగా బాధితులపై కేసులు నమోదు చేయడం సిగ్గుచేటు అన్నారు బాధితులను వెంటబడి వెంబడించి దాడి చేసి చెప్పరాని బూతులు తిట్టి కాలుతో తన్ని పసిబిడ్డను హత్య చేసిన హంతకులను మాత్రం పోలీసులు ఒక కంటకనిపెట్టారని చెప్పారు చట్టం ముందు అందరూ సమానులే అని చెప్పే పోలీసులు హంతకులకు న్యాయం బాధితులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బాధితులకు న్యాయంచేసే క్రమంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.సీఎం సొంత జిల్లాలో ఈ ఘటన జరిగితే ముఖ్యమంత్రి ఎందుకు మౌనం పాటిస్తున్నారని విమర్శించారు. తక్షణమే సీఎం నోరు విప్పాలని డిమాండ్ చేశారు తక్షణమే హత్యా నేరం కింద 103 సెక్షన్ పెట్టాలని డిమాండ్ చేశారు.దోషులను తక్షణమే శిక్షించకపోతే రాష్ట్రం లోని అన్నీ రజక సంఘాలు కలిసి న్యాయం జరిగేంతవరకు పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ రజక మహిళా సంఘం వ్యవస్థపాక అధ్యక్షురాలు శ్రీమతి మల్లేశ్వరపు రాజేశ్వరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# కలియుగ దైవం జోలికి వెళితే అదే గతి పడుతుంది

**టిటిడి మాజీ బోర్డు సభ్యులు “బక్కని నర్సింహులు“ సంచలన వ్యాఖ్యలు..**

**హిందూ ధర్మం పట్ల తండ్రి వైఎస్, కొడుకు జగన్ ది అదే దారి**

**ఏడుకొండలను రెండు కొండలుగా కుట్ర చేసి “వైయస్“ పోయాడు**

**లడ్డూ కల్తీతో వైఎస్ జగన్ మహాపాపం చేశాడు**

**కలియుగ దైవం ఎవరిని వదిలిపెట్టదు**

**మీడియాతో టిటిడి బోర్డు మాజీ సభ్యుడు, తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** కేవలం లాభాపేక్షతోనే కాకుండా,హిందూ ధర్మం పట్ల ఉన్న వ్యతిరేకతతోనే ఒక సిండికేట్‌గా ఏర్పడి తిరుపతి పవిత్ర లడ్డూను కల్తీ చేశారని ఈ మహా పాపం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను ఊరికే వదిలిపెట్టదని తప్పకుండా శిక్ష అనుభవించక తప్పదని తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ బోర్డు సభ్యుడు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు సంచలన వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో బక్కని స్థానిక మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ సాక్షిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన తిరుమల లడ్డూ కల్తీ ఉదంతాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహాపాపంగా అభివర్ణిస్తూ అసెంబ్లీలో ఆధారాలతో సహా సమగ్ర వివరాలు వెల్లడించారనీ బక్కని గుర్తు చేశారు.దాదాపు 20 కోట్ల కల్తీ లడ్డూలను భక్తులకు పంపిణీ చేసి,కోట్ల మంది హిందువుల విశ్వాసాలతో ఆడుకున్నారని, ఇది కేవలం అవినీతి మాత్రమే కాదని, వ్యవస్థీకృత నేరమని బక్కని మండిపడ్డారు. ఐదేళ్లలో సుమారు 60 లక్షల కిలోల కల్తీ నెయ్యిని నిబంధనలకు విరుద్ధంగా సేకరించి,రూ.231 కోట్లకు దోచేశారని సీఎం లెక్కలతో సహా నిరూపించారన్నారు. కేవలం లాభాపేక్షతోనే కాకుండా,హిందూ ధర్మం పట్ల ఉన్న వ్యతిరేకతతోనే ఒక సిండికేట్‌గా ఏర్పడి ఈ కుట్రకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎన్‌డీడీబీ నివేదిక ద్వారా బయటపడిన ఈ వాస్తవాలను గత పాలకులు తొక్కిపెట్టే ప్రయత్నం చేశారని, ఆ భగవంతుడి సంకల్పం వల్లే ఈ నిజం నేడు బయటపడిందని బక్కని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కుంభకోణంపై సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు సిట్ విచారణ కొనసాగుతోందని, అక్రమార్కులు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారన్నారు. కేవలం లడ్డూ కల్తీ మాత్రమే కాకుండా,గత ఐదేళ్ల టీటీడీ పాలనలో జరిగిన ఇతర అక్రమాలను వెలికితీసేందుకు ఒక ఏకసభ్య కమిటీని నియమించినట్లు బక్కనీ ఈ సందర్భంగా మీడియాకు వెల్లడించారు. దోషులకు కఠిన శిక్షలు పడేలా చేసి, తిరుమల పవిత్రతను కాపాడటమే తమ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యతని ఆయన పునరుద్ఘాటించారు.తిరుమల ఆలయ గౌరవ మర్యాదలను కాపాడేందుకు భవిష్యత్తులో అత్యంత కఠినమైన చట్టాలను తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారనీ, తిరుమలను మళ్లీ ఆధ్యాత్మిక కేంద్రంగా పూర్వవైభవం తీసుకువస్తామని భరోసా ఇచ్చారు.

### జగన్ కు అదే గతి పడుతుంది..

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ లడ్డు కల్తీ విషయంలో చేసిన పొరపాటు ఆయనను పాపం వదిలిపెట్టబోదని కర్మ అనుభవించక తప్పదని బక్కని నర్సింహులు హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి గతంలో తిరుపతి ఏడుకొండల ను రెండు కొండలుగా చేసే కుట్ర చేసి మహా పాపం మూట కట్టుకొని పోయాడని నేడు అదే దారిలో వైఎస్ జగన్ అనుసరిస్తున్నాడని మహా పాపం చేసిన వారికి పాపం తగలక తప్పదని నాశనం అయిపోక మానాడని అన్నారు.నేడు తిరుపతి పవిత్ర పుణ్యక్షేత్రంలో స్వామిని అన్యమతస్తులు సైతం ఎంతో భక్తి శ్రద్ధలతో కొలుస్తున్నారని వివరించారు. ముఖ్యంగా ముస్లింలు కూడా ఆలయాన్ని సందర్శిస్తున్నారని గుర్తు చేశారు. దేవుడు మంత్రా దీనమైతే, ఆ మంత్రం బ్రాహ్మణాధితమైతుందని ఎంతో పరమ పవిత్రత గల లడ్డును కల్తీ చేసిన పరమ దుర్మార్గం చరిత్రలో ఎక్కడ లేదని తప్పకుండా జగన్ కర్మ అనుభవించక తప్పదని మాజీ ఎమ్మెల్యే బక్కని శాపనార్థాలు పెట్టారు.

# షాద్ నగర్ లో ఇంటర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డిసిపి శిరీష.





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు బుధవారం రోజు నిర్వహించిన వార్షిక పరీక్షల సందర్భంగా,ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణ కోసం సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంది. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు కమిషనరేట్ పరిధిలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయబడింది.ఈ సందర్భంగా షాద్‌నగర్,డిసిపి శిరీష,మొయినాబాద్,మహేశ్వరం డివిజన్లకు చెందిన డీసీపీలు.పరీక్షా కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారుఅన్ని కేంద్రాల్లో పరిస్థితి ప్రశాంతంగా ఉందని అధికారులు తెలిపారు.

# కోహెడ పండ్ల మార్కెట్ కు సిరిపురం యాదయ్య పేరును నామకరణం చేయాలి

**రాష్ట్ర బీసీ నాయకులు వడ్డేపల్లి లక్ష్మయ్య డిమాండ్**



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్): ఫిబ్రవరి 25,** రంగారెడ్డి జిల్లా కోహెడ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయిలో పండ్ల మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర బీసీ నాయకులు వడ్డే పల్లి లక్ష్మయ్య.కోహెడ ప్రాంతంలో సర్వే నంబర్ 167 లో రాష్ట్ర ప్రభుత్వం 239 ఎకరాలు అధునాతనమైన పండ్ల మార్కెట్ నిర్మాణానికి అధికారికంగా ప్రభుత్వం కేటాయించి ఆమోదం తెలపడం శుభపరిణామం అన్నారు. కోహెడలో ఏర్పాటు చేసే పండ్ల మార్కెట్ కు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు అమరుడు సిరిపురం యాదయ్య పేరును నామకరణం చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు అసలుబాసిన సిరిపురం యాదయ్య పేరుమీద నామకరణం చేస్తే వారికి ఘనమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఉమ్మడి హయత్ నగర్ మండలం పరిధిలోని చిరు వ్యాపారులకు నిరుద్యోగులకు యువకులకు పండ్ల మార్కెట్లో ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు,ప్రజా సంఘ నాయకులు పన్నం నరేందర్ నేత అందగట్ల విట్టల్ నేత,రమేష్, వర్గాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతిశీల మహిళ సమ్మేళనం పోస్టర్ ను ఆవిష్కరించి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..




**ప్రజావినికిడి,(నాగోల్):**రాబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జయచంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రగతిశీల మహిళ సమ్మేళనం కార్యక్రమాన్ని మార్చి 3వ తేదీ ఉదయం నాగోల్‌లోని పీ.ఏం.ఆర్. గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించనున్నారు.బుధవారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల సాధికారత, సమాన హక్కులు, విద్యా అలాగే ఉపాధి అవకాశాల విస్తరణకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, వారి ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని మహిళలు పార్టీలకు అతీతంగా భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ పోస్టర్ ఆవిష్కరణలో నియోజకవర్గ పరిధిలోని పలువురు సీనియర్ మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా






**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా కేంద్రం కలెక్టరేట్ కార్యాలయం ముందు బుధవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్ డి)ఆధ్వర్యంలో వికలాంగుల సమస్యలపై భారీ ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఆశన భుజంగారెడ్డి నేతృత్వంలో కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన ఈ నిరసన కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కే.వెంకట్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ,

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 26 నెలలు పూర్తవుతున్నప్పటికీ వికలాంగుల పెన్షన్‌ను రూ.6000కు పెంచే హామీ ఇంకా అమలు కాలేదని విమర్శించారు. 2026-2027 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో వికలాంగుల పెన్షన్ పెంపు కోసం తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. 2023 సంవత్సరం నుంచి సుమారు 24.85 లక్షల మంది కొత్త పెన్షన్‌ల కోసం ఎదురు చూస్తున్నప్పటికీ ప్రభుత్వం మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

అలాగే 2005 చట్టాన్ని రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన (విబిజిఆర్ఏఎంజి)2025 చట్టం వల్ల పని చేస్తున్న వికలాంగుల ఉపాధిపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని పేర్కొన్నారు.వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.34ను తక్షణమే అమలు చేయాలని కోరారు.

వికలాంగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి పెన్షన్ పెంపుతో పాటు ఉపాధి,విద్య,వైద్యం రంగాల్లో సమగ్ర చర్యలు చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జారుకొని రాజు,జిల్లా ఉపాధ్యక్షులు కె.యాదయ్య, మనీలా రవీందర్,మహేశ్, దశరథ్, జంగమ్మ,బోడ శ్రీనివాస్,శేఖర్ రెడ్డి,సుగుణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# అమీర్‌పేట సర్కిల్‌లో అక్రమంగా బహుళ అంతస్తులు..

**అనుమతులు ఒకలా నిర్మాణాలు మరోలా..**
**నోటీసులకే పరిమితమైన అధికారులు..**
**అధికారుల మౌనం వెనుక కారణం ఏమిటి..?**





**ప్రజావినికిడి (హైదరాబాద్):** అమీర్‌పేట సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరు ఏమాత్రం తగ్గటం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని కమర్షియల్ కార్యకలాపాలు నిర్వహించడం, అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తులు, సెల్లార్లు నిర్మించడం జోరుగా సాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు హాస్టల్ పేరుతో భారీ భవంతులు కట్టడం వంటి మున్సిపల్ చట్టం ఉల్లంఘనలు బహిరంగంగానే జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### రెసిడెన్షియల్ అనుమతులు, కమర్షియల్ దందా..

మున్సిపల్ నిబంధనల ప్రకారం నివాస గృహాల కోసం ఇచ్చిన అనుమతులతోనే కొందరు యజమానులు కమర్షియల్ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. హోటల్లు, విద్యాసంస్థలు, హాస్టళ్లు, కార్యాలయాలు పేరుతో పెద్ద ఎత్తున వ్యాపార వినియోగం జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తులు, సెల్లార్లు,స్టిల్ట్ లో వ్యాపారాలు పట్టణ ప్రణాళిక నిబంధనలను తుంగలో తొక్కుతూ అనుమతిలో ఉన్నదానికంటే ఎక్కువ అంతస్తులు నిర్మించడం సాధారణంగా మారిందని ఇందులో టౌన్ ప్లానింగ్ సిబ్బంది అధికారులకు లక్షలలో లంచాలు అందుతున్నాయని స్థానిక ప్రజలు బహిరంగంగా చెబుతున్నాయి. కొన్ని భవనాలు అనుమతికి మించి ఎత్తుకు పెరిగినా, కూల్చివేత చర్యలు కనిపించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. అమీర్ పేట సర్కిల్ పరిధిలోని శివ బాగ్,బుద్ధ నగర్, ధరంకరం రోడ్ లలో ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, హాస్టల్ పేరుతో రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని భారీ భవంతులు కడుతున్నారు. విద్యార్థుల కోసం అని హాస్టల్ నిర్వహణ పేరుతో అమీర్పేట సర్కిల్ పరిధిలో అనేక ప్రాంతాల్లో భారీ కమర్షియల్ తరహా భవంతులు నిర్మిస్తున్నారని సమాచారం. పార్కింగ్,భద్రత, అగ్నిమాపక నిబంధనలు పక్కనపెట్టి అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

### అధికారులపై లంచాల ఆరోపణలు



గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన కొందరు అధికారులు అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బదులు,లంచాలు తీసుకుని కన్నుగప్పుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సెక్షన్ ఆఫీసర్ నుంచి ఏసిపి, డిప్యూటీ కమిషనర్ స్థాయి వరకు అక్రమ నిర్మాణాల ద్వారా "కనక వర్షం" కురుస్తోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు సాగడం వల్ల అభివృద్ధి ఛార్జీలు, అనుమతులు డబ్బులు ప్రభుత్వానికి చేరకుండా నష్టం వాటిల్లుతోందని నిపుణులు అంటున్నారు. ఇది నగర ప్రణాళికను పూర్తిగా దెబ్బతీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



### జోనల్ కమిషనర్ల జోక్యం అవసరం..

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విచ్చలవిడిగా నిలిచిపోతున్న అక్రమ నిర్మాణాలపై జోనల్ కమిషనర్లు ఉక్కు పాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు. అమీర్‌పేట సర్కిల్‌లో జరుగుతున్న చాలా అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులైనా అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ అంతస్తుల కూల్చివేత, కమర్షియల్ దుర్వినియోగంపై ఏసీబీ అధికారులచే ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# తెలంగాణ అసెంబ్లీని ముట్టడిస్తాం..

**షాద్ నగర్ న్యాయవాదుల హెచ్చరిక.. - షాద్ నగర్ చేరుకున్న "అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్" పాదయాత్ర..**
**షాద్ నగర్ కోర్టు ఎదుట న్యాయవాదుల ధర్నా..**
**తోటి న్యాయవాదులతో కలిసి పాదయాత్ర చేపట్టిన షాద్ నగర్ బార్ అసోసియేషన్ నాయకులు..**
**సంఘీభావం ప్రకటించిన బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వేణుగోపాలరావుగుండుబావి శ్రీనివాస్ రెడ్డి..**







**ప్రజావినికిడి,(షాద్ నగర్):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినాక న్యాయవాదుల పై దాడులు, హత్యలు పెరిగిపోయాయని షాద్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నర్వ వేణుగోపాలరావు, గుండుబావి శ్రీనివాస్ రెడ్డిలు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక కోర్టు ఎదురుగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నా శిబిరంలో వారు మాట్లాడారు. ఈనెల 9న తొమ్మిదిన అలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు న్యాయవాదుల ఆధ్వర్యంలో అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లును అమలు చేయాలని ఉద్దేశంతో మహా పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. 126 కిలోమీటర్లు పూర్తిచేసుకుని అసెంబ్లీ ముట్టడి జరుగుతుందని వారు పేర్కొన్నారు. షాద్ నగర్ కు చేరుకున్న పాదయాత్ర కు వారు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక న్యాయవాదులు నర్వ వేణుగోపాలరావు, గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, సబియా సుల్తానా, చెంది మహేందర్ రెడ్డి,దొడ్డి శ్రీనివాస్ తదితర న్యాయవాదులు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడేందుకు న్యాయవాదులే కారణమని,రాష్ట్ర ఏర్పాటులో న్యాయవాదుల పాత్ర కీలకమని, తీరా రాష్ట్ర సిద్ధించాక తమకే రక్షణ లేకుండా పోయిందని వారు వాపోయారు. తమ పై నిత్యం దాడులు, దమనకాండ, హత్యలు జరుగుతూనే ఉన్నాయని తమకు రక్షణ కావాలని 12 ఏళ్లుగా మొరపెట్టుకున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. గత 5 ఏళ్ల క్రితం న్యాయవాదులైన వామన్ రావు దంపతులను కిరాతకంగా హత్య చేశారని, అనంతరం శ్రీనివాస్ రెడ్డి, విజయారెడ్డి, ఇజాజ్,స్వప్న, ఖదీర్ ఇలా వరుస హత్యలు జరుగుతూనే ఉన్నాయని వారు ఆందోళన చెందారు. మాకురక్షణ చట్టం తేవాలని రెండు నెలల క్రితం ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అలంపూర్ నుండి బార్ అసోసియేషన్ పాదయాత్ర చేయగా భూత్పూర్ వద్ద ఉమ్మడి జిల్లాకు చెందిన ముగ్గురు శాసనసభ్యులు వంశీకృష్ణ,శ్రీనివాస్ రెడ్డి,మధుసూదన్ రెడ్డిలు 10 రోజుల్లో శీతాకాలం



సమావేశాల్లో రక్షణ చట్టం అసెంబ్లీలో ప్రవేశపెడతామనే హామీతో అక్కడే పాదయాత్ర విరమించామని, అయినా వంద రోజులు దాటిపోయినా ప్రభుత్వంలో స్పందన లేదని విమర్శించారు. తిరిగి భూత్పూర్ కూడలి నుండే ఛలో సెక్రటేరియట్ పిలుపుతో పాదయాత్ర కొనసాగిస్తతున్నామని, ఉమ్మడి జిల్లాలోని న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారని, నేడు షాద్ నగర్ చేరుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఇక్కడి నుండి పాదయాత్రలో షాద్ నగర్ అధ్యక్ష, కార్యదర్శులు ఆధ్వర్యంలో పలు న్యాయవాదులు పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది గంతల శివయ్య, సబియాసుల్తానా, కంచి రాజగోపాల్, ఎంఏ కరీం,చెంది మహేందర్ రెడ్డి, దొడ్డి శ్రీనివాస్, మహిళా న్యాయవాదులు జూనియర్ సీనియర్ న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మీడియా అకాడమీ ఛైర్మన్‌గా శ్రీనివాసరెడ్డి పదవీకాలం పొడిగింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25ప్రజావినికిడి**

తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్‌గా కె. శ్రీనివాసరెడ్డి పదవీకాలం మరో రెండేళ్లు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ 24తో ఆయన పదవీకాలం ముగిసింది. దీంతో కొత్తవారిని నియమిస్తారని అంతా అనుకున్నారు. కానీ ప్రభుత్వం తిరిగి శ్రీనివాసరెడ్డికే అవకాశం ఇచ్చింది. ఈ క్రమంలో మరో రెండేళ్లపాటు ఆయన పదవిలో కొనసాగనున్నారు. తన పదవీకాలం పొడిగించినందుకు ఆయన సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు.



## శంషాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా విస్తరించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వినతి

### స్పందించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**ప్రజావినికిడి, (శంషాబాద్):** రాజేందర్‌నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బుధవారం ఉదయం సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిశారు. శంషాబాద్ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో శంషాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా విస్తరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. శంషాబాద్ అలాగే చుట్టుపక్కల ప్రాంతాల్లో జనాభా వేగంగా పెరుగుతున్నదని, ప్రస్తుతం ఉన్న వైద్య సదుపాయాలు జనాభా అవసరాలకు సరిపోలేకపోతున్నాయని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అత్యవసర చికిత్సలు,గర్భిణీ మహిళలకు ప్రసూతి సేవలు,శిశువులు, చిన్నారులకు అవసరమైన వైద్య సదుపాయాలు సమర్థవంతంగా అందుబాటులో ఉండాలంటే ఆసుపత్రి విస్తరణ తప్పనిసరిగా జరగాలని స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని,ప్రభుత్వ సహకారంతో శంషాబాద్ ప్రాంతాన్ని ఆరోగ్య సేవల దృష్ట్యా మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. మంత్రి ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలిస్తామని, త్వరలోనే సమర్థవంతమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. శంషాబాద్ ప్రజలు ఎమ్మెల్యే ఈ కృషిని హర్షంగా స్వాగతిస్తున్నారు. ఆసుపత్రి విస్తరణ త్వరగా జరిగి స్థానికులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## చింతగూడ గ్రామం వద్ద గంజాయి పట్టివేత

### ముగ్గురు రిమాండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఎ. బాలరాజు

**షాద్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై అధికారులు కఠిన చర్యలు**






**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం చింతగూడ గ్రామ పరిధిలోని శ్రీబాలాజీ పౌల్ట్రీ ఫామ్‌లో టికెదార్‌గా పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన ఆత్మ మహతో తన స్వరాష్ట్రం నుంచి కిలోల కొద్దీ గంజాయి తెచ్చి,చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి బూర్గుల,కాశిరెడ్డిగూడ, చింతగూడ,బాలానగర్,షాద్ నగర్ పరిసర ప్రాంతాల్లోని ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న కార్మికులను లక్ష్యంగా చేసుకుని విక్రయిస్తున్నట్టు సమాచారం అందింది. పక్కా సమాచారంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రంగారెడ్డి డివిజన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం 24 ఫిబ్రవరి సాయంత్రం దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా ఆత్మ మహతోను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 1.7 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకుంది. ఈ అక్రమ వ్యాపారంలో సహకరిస్తున్న బీహార్‌కు చెందిన సుశీల్ కుమార్, ప్రేమ్ రామ్‌లను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం ముగ్గురిని షాద్ నగర్ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించగా,కోర్టు ఆదేశాల మేరకు 25 ఫిబ్రవరి న రిమాండ్‌కు తరలించారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఎ.బాలరాజు,ఎస్సై కె. వెంకటేశ్వర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# నాలగేళ్లయినా ముగియని ఉక్రెయిన్ సంక్షోభం !

**ఫిబ్రవరి 25ప్రజావినికిడి**
ప్రపంచంలో ఏ యుద్దాలను తీసుకున్నా నష్టపోతున్నది ప్రజలే. ఆయా దేశాలు ఆర్థికంగా నష్టపోతున్నాయి. ప్రపంచ దేశాలను నష్టాల కుంపట్లో పడేస్తున్నాయి. రష్యా,ఉక్రెయిన్ యుద్ధం మొదలై నాలుగేళ్లు దాటింది. ఎందుకు యుద్ధం మొదలు పెట్టారో తెలియడం లేదు. అలాగని ముగింపు కూడా పలకడం లేదు. ఈ రావణ కాష్టం ఇప్పట్లో చల్లారేలా లేదు. అగ్రరాజ్యం తలచుకుంటే అంతే సంగతులని రష్యా నిరూపిస్తే... అమెరికా దానిని నిజం చేసింది. రష్యా బాటలోనే అమెరికా కూడా అడపాదడపా దాడులతో ప్రపంచాన్ని గుప్పిట పెట్టుకోవాలని చూస్తోంది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక భౌతిక దాడులతో పాటు, ఆర్థిక దాడులతో ప్రపంచాన్ని బెంబేలెత్తిస్తున్నారు. ఇకపోతే ఒకప్పటి సోవియట్ యూనియన్‌లోని ఉక్రెయిన్ అధినేత జెలెన్స్కీ చేష్టల కారణంగా రష్యాతో కయ్యానికి దిగారు. పుతిన్, ఎలన్స్కీ ఇద్దరూ బాగానే ఉన్నారు. కానీ ఇరు దేశాల ప్రజలు తీరని సంక్షోభంలో కూరుకు పోయాయరు. వేలాదిమంది మృత్యువాత పడ్డారు. ఫిబ్రవరి 24వ తేదీతో ఉక్రెయిన్ యుద్ధం ఐదెయేట ప్రవేశించింది. దీనికి బాధ్యులైన నాటో కూటమి దేశాలు ఎలా, ఎప్పుడు ముగింపు పలుకుతాయో తెలియటం లేదు. నిజానికి ట్రంప్ కూడా ముగింపు చేసే సాహసం జరగడం లేదు. యుద్దాలకు నేను ముగింపు పలుకుతున్నానని బీరాలు పలికిన ట్రంప్ ఈ యుద్దాన్ని కూడా ఆపుతానని చెప్పినా, ఆ పని చేయలేక పోయారు. ఉక్రెయిన్ తాజా సంక్షోభానికి నాలుగేళ్లు నిండినప్పటికీ నిజానికి 2014 నుంచి ఈ అంతర్యుద్ధం కొనసాగుతున్నది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఐరోపా ఖండంలో దీర్ఘకాలం సాగిన పోరుగా ఇప్పటికే చరిత్రలో ఉక్రెయిన్ సంక్షోభం నమోదైంది. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రపంచం మీద ప్రభావం చూపుతున్నది. ఏ దేశం కూడా ఎదుర్కోని తీవ్రమైన ఆంక్షలను రష్యా మీద నాటో కూటమి దేశాలు అమలు చేస్తున్నాయి. రష్యాతో వాణిజ్య లావాదేవీలు నిర్వహించే భారత్ తదితర దేశాల మీద కూడా అపరాధ పన్నుల విధింపు, ఇతర చర్యలు తీసుకుంటామని అమెరికా బెదిరిస్తున్న సంగతి తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనకుండా చేసిన ట్రంప్ ఎలా పెత్తనం సాగిస్తున్నాడో గమనించవచ్చు. ఇప్పటి వరకు ఉక్రెయిన్ పోరులో రెండు దేశాలకు జరిగిన నష్టాల గురించి పరస్పరం అతిశయోక్తులు తప్ప నిజానిజాలు వెల్లడి కావటం లేదు. రెండు వైపులా 20 లక్షల మంది సైనికులు గాయపడటం లేదా మరణించి ఉంటారన్నది ఒక అంచనా. పన్నెండున్నర లక్షల మంది రష్యన్లు మరణించి నట్లు ఉక్రెయిన్ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే సిఎస్ఐఎస్ అనే సంస్థ 3.25 లక్షల మంది మరణించటంతో సహా పన్నెండు లక్షల మంది రష్యా వైపు బాధితులు ఉన్నట్లు చెబుతున్నది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఏ పోరులోనూ ఇంత నష్టం జరగలేదు. తమకు వ్యతిరేకంగా నాటో విస్తరణ పేరుతో ఉక్రెయిన్‌కు సభ్యత్వ మిచ్చి తమ ముంగిటకు అణ్వాయుధాలను మోహరించాలన్న అమెరికా ఎత్తుగడలను వమ్ము చేస్తూ గతంలో తన ప్రాంతంగా ఉన్న క్రిమియా ద్వీపాన్ని రష్యా ఆ ఏడాది విలీనం చేసుకుంది. ఉక్రెయిన్ పాలకులు అప్పటి నుంచి రష్యన్లు మెజారిటీగా ఉన్న తమ డాన్‌బాస్ ప్రాంతంపై దాడులకు మిలిటరీని దించారు. దానికి వ్యతిరేకంగా ఆ ప్రాంతంలో తలెత్తిన




తిరుగుబాటుకు రష్యా మద్దతు ఇచ్చింది. సైనిక చర్య ప్రారంభించి నప్పటి నుంచి నాలుగేళ్ల కాలంలో 26 శాతం ఉక్రెయిన్ ప్రాంతాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుంది. మెల్లమెల్లగా కొత్త ప్రాంతాలకు చొచ్చుకుపోతున్నది. ఈ నాలుగేళ్ల యుద్ధ పర్యవసానాలను పరిశీలిస్తే ఇది అంత తేలికగా ముగిసేలా లేదు. పుతిన్ కూడా వదిలేలా లేరు. ఇప్పుడున్న యథాతథ స్థితిలో పోరు ముగించటానికి తాము సిద్ధమేనని, అయితే డాన్‌బాస్ తూర్పు ప్రాంతంలో తమ మిలిటరీ అక్కడే ఉండాలని జెలెన్స్కీ పట్టుబడుతున్నాడు. ఉక్రెయిన్ తిరుగుబాటు ప్రాంతాలకు
స్వాతంత్ర్యం ఇవ్వాలని, దాని మిలిటరీ బలం, ఆయుధాలను పరిమితం చేయాలని, మరేదేశ మిలిటరీ ఏ రూపంలోనూ ఉక్రెయిన్ గడ్డ మీద ఉండకూడదని పుతిన్ పునరుద్ఘాటిస్తున్నాడు. అయితే అమెరికా ప్రభావంలో ఉన్న జెలెన్స్కీ మాత్రం పాత సోవియట్ బంధాన్ని మరచి వ్యవహరించడమే యుద్దానికి హేతువుగా గుర్తించాలి. ప్రస్తుతం రష్యా ఆధీనంలో ఉన్న ప్రాంతం పారిశ్రామికంగా, మిలిటరీ రవాణాకు కీలకమైన రైల్వేలు, రోడ్లు ఈ ప్రాంతంలోనే ఉన్నందున వాటిని వదులుకొనేందుకు పుతిన్ సిద్ధంగా లేడు. ఇకపోతే దాడుల కారణంగా ఉక్రెయిన్ జనాభా 4.2 కోట్ల మందిలో నాలుగో వంతు మంది ఇతర దేశాలకు తరలిపోయినట్లు చెబుతున్నారు. రష్యా ఆధీనంలోని ప్రాంతాలలో 50 లక్షల మంది నివశిస్తున్నారు. క్రిమియాతో సహా 26 శాతం భూ భాగాన్ని ఉక్రెయిన్ కోల్పోయింది. అయితే జెలెన్స్కీ దళాలు తిరిగి స్వాధీనం చేసుకున్న ప్రాంతాలను తీసి వేస్తే ఆ మొత్తం 20 శాతానికి తగ్గినట్లు మరొక అంచనా. గత మూడు సంవత్సరాల్లో పెద్దగా రష్యన్లు ముందుకు పోలేదని మరి కొందరు చెబుతున్నారు. రష్యా సైనిక చర్య ప్రారంభం నుంచి నాలుగేళ్లలో ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా నష్టపోయింది. రష్యా ప్రధాన కేంద్రీకరణ మౌలిక సదుపాయాలను నాశనం చేయటం, ఆర్థిక మూలాలను దెబ్బ తీయటంపైనే కొనసాగుతున్నది. విద్యుత్ సరఫరా తీవ్రంగా దెబ్బతిన్న కారణంగా ఫ్యాక్టరీలను నడిపేందుకు డీజిల్ జనరేటర్లను ఆశ్రయించాల్సిన దుస్థితి. మిలిటరీ చర్య ప్రారంభించిన తొలి రోజుల్లో పుతిన్ యంత్రాంగం వేసిన అంచనాలు దెబ్బతిన్నాయి. నాటో కూటమి దేశాలు ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధాలు, ఆర్థిక సాయంతో పాటు రష్యన్ మిలిటరీ కదలికల గురించి కీలకమైన సమాచారాన్ని అందించటంతో తీవ్రమైన ఎదురుదెబ్బలు తగిలాయి. దాంతో వ్యూహం మార్చు కోవాల్సి వచ్చింది. కొన్ని వారాల్లో కీవ్ పతనం అవుతుందన మాస్కో అంచనాలు తప్పాయి. రష్యా కోరిన విధంగా కొంత ప్రాంతాన్ని కోల్పోయి ఒప్పందం చేసుకుంటే సరే లేకపోతే ఉక్రెయిన్ గెలిచే అవకాశాలు లేవని డోనాల్డ్ ట్రంప్ గతేడాది నవంబరులో బహిరంగంగానే చెప్పాడు. గతేడాది ఇరాన్ మీద దాడులు, మరోసారి హెచ్చరికలు, వెనిజులా అధ్యక్షుడిని అపహరించిన డోనాల్డ్ ట్రంప్ రష్యా మీద చర్యకు ఎందుకు వెనకాడుతున్నట్లు అని కొందరు విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. రష్యా మీద ఎన్ని ఆంక్షలు విధించినప్పటికీ అవి పనిచేయటం లేదని ట్రంప్‌కు అర్థమైంది. మొత్తానికి ఈ రావణ కాష్టం చల్లారేలా లేదు. ఇరు దేశాలు కూర్చుంటేనే సయోధ్య కుదరగలదు. అమెరికాలాంటి దేశాలు, నాటో జోక్యం వల్లనే ఇది మరింత ముదిరిందన్న సుస్పష్టం.

## రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో 2,721 డయాలసిస్ మిషన్లు

### మండలి ప్రశ్నోత్తరాల్లో మంత్రి సత్యకుమార్ వెల్లడి

**అమరావతి,ఫిబ్రవరి 25ప్రజావినికిడి**
రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,721 డయాలసిస్ మిషన్లు అందుబాటులో ఉన్నాయని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఇందులో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 985 మిషన్లు, నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో 1,736 డయాలసిస్ మిషన్లు ఉన్నాయని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 21,504 మంది కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు ఉన్నారన్నారు. ఏపీలో డయాలసిస్ కేంద్రాల సంఖ్య పెంపుపై శాసనమండలిలో ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నకు మంత్రి సత్యకుమార్ యాదవ్ సమాధానం ఇచ్చారు. ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ బాధితుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు



తీసుకుంటోందని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో డయాలసిస్ కేంద్రాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో 14 కొత్త డయాలసిస్ కేంద్రాలను మంజూరు చేశామని మంత్రి వెల్లడించారు. గతంలో నెలకు సుమారు 40 వేల డయాలసిస్ సెషన్లు జరుగగా... ప్రస్తుతం 66 వేల సెషన్లకు పెరిగాయని మంత్రి తెలిపారు. 675 మంది పేషెంట్లకు నెలకు 10 వేల రూపాయల చొప్పున పింఛన్లు అందిస్తున్నామని చెప్పారు. కిడ్నీ మార్పిడి చేసుకున్న రోగులకు కూడా పింఛన్లు అందించే అంశాన్ని పరిశీలిస్తున్నామని వివరించారు. కిడ్నీ రోగుల చికిత్సపై సగటున 86 వేల రూపాయల చొప్పున గత 20 నెలల్లో మొత్తం 224 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# విద్యార్థులతో పవన్ ముచ్చట్లు

**అమరావతిఫిబ్రవరి 25ప్రజావినికిడి**
ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా.. చర్చలను వీక్షించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను అనుమతిస్తున్న విషయం తెలిసిందే. పలు పాఠశాలల విద్యార్థులను విడతల వారీగా సభకు అనుమతిస్తున్నారు. 25-40 నిమిషాల వరకు సభా కార్యకలాపాలను వీక్షించేందుకు.. విద్యార్థులను అనుమతిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం అమృత లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వచ్చారు.

అసెంబ్లీ సమావేశాలను గ్యాలరీలో కూర్చుని వీక్షించారు. అనంతరం.. విద్యార్థులు.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా.. ఇతర మంత్రులను కలుసుకున్నారు. వారితో ఫొటోలు దిగారు. అనంతరం.. పవన్ కల్యాణ్ విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. --సీఎం సార్ ప్రసంగం విన్నారా-- అంటూ.. పలువురు విద్యార్థుల ను ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుకు సుదీర్ఘ అనుభవం ఉందని.. ఆయన పాలనా దక్షుడని విద్యార్థుల కు తెలిపారు. ఆయన ప్రంగాన్ని వినే అవకాశం రావడం అదృష్టమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాను విద్యార్థిగా ఉన్నప్పుడు.. అసెంబ్లీ సమావేశాలను వీక్షించే అవకాశం రాలేదని.. పవన్ కల్యాణ్ తెలిపారు.



పుస్తకాల్లో చదువుకున్నానని చెప్పారు. బలమైన నాయకులుగా ఎదగాలంటే నిరం తరం అధ్యయనం చేయాలని, చరిత్రను తెలుసుకోవాలని సూచించారు. తరచుగా గ్రంథాలయాలకు వెళ్లాలని.. మహనీయుల జీవిత విశేషాలను తెలుసుకోవాలని తెలిపారు. అధ్యయనంతోనే అన్నీ అలవడు తాయని చెప్పారు. ప్రతి విషయాన్నీ నిశితంగా గమనించాలని సూచించారు. అనంతరం.. విద్యార్థులు.. స్పీకర్ అయ్యన్న పాత్రుడిని కలుసుకున్నారు. ఆయన సైతం విద్యార్థుల ను పలు ప్రశ్నలు అడిగారు. సభలో జరిగే చర్చలు ఎలా ఉన్నాయని.. వీటిపై ఆసక్తి ఉందా? అని ప్రశ్నించా రు. పాఠశాలల్లోనూ మాక్ అసెంబ్లీలు నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులకు స్పీకర్ సూచించారు. తద్వారా చట్ట సభల వ్యవహారంపై విద్యార్థులకు అవగాహన ఏర్పడుతుందని చెప్పారు

## తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపిన అధికారులు**
**హైదరాబాద్,ఫిఫ్రిబ్రవరి 25ప్రజావినికిడి**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. విద్యార్థులు వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలకు ఉదయాన్నే చేరుకున్నారు. దీంతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులను ఆయా కళాశాలల సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఫస్టియర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. గురువారం నుంచి సెండియర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇంటర్ పరీక్షల కోసం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 1495 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 9.97 లక్షల మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ఇంటర్ పరీక్షలకు హాల్ టికెట్ ఉంటేనే అనుమతిస్తున్నారు. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్లను పరీక్షకు అనుమతిస్తారు. హాల్‌టికెట్‌పై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా ఎంట్రీ ఉంటుంది. ఒక్క హాల్‌టికెట్ వెంట ఉంటే సరిపోతుంది. ఎలాంటి గుర్తింపు పత్రాలు అవసరంలేదు. ఈూజాగా సమాధాన పత్రాల మూల్యాంకనం షెడ్యూల్‌ను ఇంటర్‌బోర్డు ప్రకటించింది. మార్చి 4 నుంచి సంస్కృతం పేపర్ల మూల్యాంకనం ప్రారంభమవుతుంది. మార్చి 15నుంచి మొదటి విడత, మార్చి 18నుంచి రెండో విడత, మార్చి 20 నుంచి మూడో విడత మూల్యాంకనం ప్రారంభమవుతుంది. ఏప్రిల్ రెండో వారంలో ఫలితాలు విడుదల చేస్తారు.

## యూత్ కాంగ్రెస్ నేతల అరెస్ట్ సిగ్గుచేటు

### కేంద్రం చర్యను తప్పుపట్టిన ప్రియాంక



న్యూఢిల్లీ**ఫిబ్రవరి 25ప్రజావినికిడి**
ఇటీవల ఢిల్లీలో జరిగిన ఎఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ యువ నేతలు భారత్- అమెరికా ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ చొక్కాలు విప్పి నిరసన తెలిపారు. సమ్మిట్‌లో నిరసన చేసిన కాంగ్రెస్ నేతల్ని పోలీసులు అరెస్టు చేయడాన్ని కాంగ్రెస్ నేత, వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా బుధవారం తీవ్రంగా ఖండించారు. ఈ అరెస్టు సిగ్గుచేటని ఆమె ధ్వజమెతారు. 'సత్యం కోసం, శాంతియుత, అహింసాయుత ప్రతిఘటన మనం గర్వించదగిన వారసత్వం. ఇది మహాత్మాగాంధీ, లక్షలాది మంది భారతీయుల పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చింది. ప్రపంచ ఒత్తిడికి తలొగ్గి భారతదేశ ప్రయోజనాలతో రాజీపడిన ప్రధానికి, ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వరం పెంచడం 1.4 బిలియన్ల భారతీయుల ప్రయోజనాలకు మంచిది. ప్రజల గొంతును పెంచినందుకు యూత్ కాంగ్రెస్ సభ్యులపై తీసుకున్న చర్య తీవ్రంగా ఖండించదగినది. సిగ్గుచేటైన విషయం. కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ యొక్క నిర్భయ సైనికులకు దృఢంగా అండగా నిలుస్తుంది ' అని ఆమె బుధవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పేర్కొన్నారు. చేశారు. అని ప్రియాంక ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈూగా, ఎఐ సదస్సులో షర్ట్ విప్పి నిరసన తెలిపిన ఘటనకు కీలక సూత్రధారిగా భావించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదరు భాను చిబ్‌ను మంగళవారం అరెస్టు చేశారు. ఉదరు భానుతోపాటు మరో ఆరుగురు కాంగ్రెస్ కార్యకర్తల్ని అరెస్టు చేసి.. వారిపై అల్లర్లకు పాల్పడినట్లు పోలీసులు అభియోగాలు మోపారు.


## ఆస్పత్రి నుంచి శరద్ పవార్ డిశ్చార్జ

ముంబయి,**ఫిబ్రవరి 25ప్రజావినికిడి** : ఇటీవల అనారోగ్య కారణాల రీత్యా చికిత్స కోసం ఎన్‌సిపి నేత శరద్‌పవార్ పూనెలోని రూబీ హాల్ ఆసుపత్రిలో చేరారు. డీహైడ్రేషన్‌కు గురైన ఆయన్ను కుటుంబ సభ్యులు ఆదివారం ఈ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం మెరుగుపడడంతో బుధవారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం శరద్‌పవార్ బాగానే ఉన్నారు. అందుకే ఆయనను డిశ్చార్జ్ చేశాం. రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించాం అని రూబీ హాల్ ఆసుపత్రి చీఫ్ కార్డియాలజిస్ట్, ఛైర్మన్ మేనేజింగ్ ట్రస్టీ అయిన డాక్టర్ పర్వేజ్ గ్రాంట్ అన్నారు. ఈూగా, శరద్‌పవార్ ఈ నెల్లోనే ఫిబ్రవరి 9న ఛాతి ఇన్ఫెక్షన్ వల్ల ఇదే ఆసుపత్రిలో చికిత్స కోసం చేరారు. ఆరోగ్యం మెరుగుపడగానే ఆయన ఫిబ్రవరి 14న డిశ్చార్జ్ అయ్యారు.

## ఉదయ్‌పూర్‌లో విరోష్ పెళ్లిసందడి

### హాజరవుతున్న అంబానీ కుటుంబం

ఉదయ్‌పూర్,**ఫిబ్రవరి 25ప్రజావినికిడి**
టాలీవుడ్ క్రేజీ జంట విజయ్ దేవరకొండ,రష్మిక మందన్న వివాహ వేడుకలు రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో ఘనంగా కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 26న జరగనున్న ఈ ప్రైవేట్ వెడ్డింగ్‌కు సంబంధించిన ప్రీవెడ్డింగ్ వేడుకలు ఇప్పటికే పీక్స్‌కు చేరుకున్నాయి. కేవలం 100 మంది అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వేడుక జరగనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రముఖ వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ కుటుంబం ఉదయ్‌పూర్‌కు చేరుకోవడంతో జోరుగా చర్చ మొదలైంది. ఆయనతో పాటు నీతా అంబానీ, కోకిలాబెన్ అంబానీ, ఆకాశ్ అంబానీ, శ్లోకా అంబానీ కూడా వచ్చినట్లు ప్రచారం సాగింది. దీంతో అంబానీ కుటుంబం విరోష్ వెడ్డింగ్‌కు హాజరవుతున్నారన్న వార్తలు వైరల్ అయ్యాయి. అయితే తాజా సమాచారం ప్రకారం అంబానీ కుటుంబం ఉదయ్‌పూర్ సందర్శనకు ఈ వివాహంతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టమైంది. ఉదయ్‌పూర్ సమీపంలోని నాథ్‌ద్వారాలో ఉన్న శ్రీనాథ్ జీ ఆలయంలో దర్శనం కోసం అంబానీ కుటుంబ సభ్యులు వెళ్లినట్లు తెలుస్తోంది. ఆలయం వద్ద తీసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు వాటిని విరోష్ వెడ్డింగ్‌కి అటాచ్ చేశారు. అయితే ఇది కేవలం యాదృచ్ఛికమేనని, పెళ్లికి సంబంధం లేదని సమాచారం. ఈ సెలబ్రిటీ వివాహం పూర్తిగా ప్రైవేట్ వేడుకగా జరుగుతోంది. ఇప్పటికే ఉదయ్‌పూర్ విమానాశ్రయంలో కనిపించిన వారిలో దర్శకుడు తరుణ్ భాస్కర్, నటి ఈషా రెబ్బా, నటి ఆషికా రంగనాథ్, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ తదితరులు ఉన్నారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కూడా హాజరయ్యే అవకాశమున్నట్లు టాక్ వినిపిస్తోంది.వివాహ విందు పూర్తిగా దక్షిణాది శైలిలో ఉండబోతోందని సమాచారం. అతిథులకు అరిటాకుల్లో భోజనం వడ్డించనున్నారు. ప్రత్యేకంగా కొబ్బరి నీళ్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి సరదా క్రీడలతో సందడి చేశారు. ఫిబ్రవరి 26, 2026న ప్రధాన వివాహం జరగనుండగా, సినీ పరిశ్రమ స్నేహితుల కోసం మార్చి 4న ప్రత్యేక విందు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. మొత్తానికి, అంబానీలు ఉదయ్‌పూర్‌లో ఉన్నారన్న విషయం నిజమే అయినప్పటికీ, అది విజయ్ దేవరకొండ,రష్మిక మందన్న పెళ్లితో సంబంధం లేదని సమాచారం.



--------------

# జింబాబ్వేతో మ్యాచ్‌లో రింకూ సింగ్ అనుమానమే!



ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో ఇండియా ముందున్న తొలి సవాల్ జింబాబ్వే. ఫిబ్రవరి 26న చెన్నైలోని ఎం.ఏ. చిదంబరం స్టేడియంలో భారత్, జింబాబ్వే జట్లు తలపడనున్నాయి. సూపర్-8లో ఒక ఓటమి తర్వాత భారత్‌కు ప్రతి మ్యాచ్ 'డూ ఆర్ డై' లాంటిదే. దాంతో గురువారం జరగనున్న ఈ మ్యాచ్ టీమిండియాకు అత్యంత కీలకం కానుంది. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచులో భారీ తేడాతో ఓటమి చెందడం జట్టుకు మైనస్ అయింది. ఇదే సమయంలో భారత జట్టుకు మరో షాక్ తగిలింది. బ్యాటర్ రింకూ సింగ్ ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా జట్టుకు తాత్కాలికంగా దూరమయ్యాడు. రింకూ తండ్రి ఆరోగ్యం విషమంగా ఉందని, ఆయనను ఆసుపత్రిలో చేర్పించినట్లు సమాచారం. లివర్ ప్రాబ్లమ్ తో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తండ్రిని చూసేందుకు, కుటుంబానికి మద్దతుగా నిలిచేందుకు రింకూ సింగ్ తన స్వస్థలానికి వెళ్లిపోయాడు. దాంతో జింబాబ్వేతో జరిగే మ్యాచ్‌లో రింకూ ఆడటం అనుమానమే. అయితే అతడి స్థానంలో జట్టులోకి ఎవరు వస్తారు అనేదానిపై చర్చ జరుగుతోంది. ఈ మ్యాచ్‌కు రింకూ సింగ్ అందుబాటులో లేకపోతే, కచ్చితంగా అక్షర్ పటేల్ అతడికి ప్రత్యామ్నాయం కావచ్చు. దాంతో పాటు బౌలింగ్ కూడా చేస్తాడు. చెన్నై పిచ్ సాధారణంగా స్పిన్ బౌలర్లకు సహకరిస్తుంది. కనుక ఈ పరిస్థితిలో అక్షర్ జట్టుకు అదనపు స్పిన్ ఆప్షన్‌గా మారతాడు. అక్షర్‌ను జట్టులోకి తీసుకుంటే భారత్ నలుగురు ఆల్‌రౌండర్లతో (శివం దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్) బరిలోకి దిగవచ్చు. దీనివల్ల బ్యాటింగ్ డెప్త్ పెరగడమే కాకుండా బౌలింగ్‌లోనూ బ్యాలెన్స్ వస్తుంది. జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ఫాస్ట్ బౌలింగ్ బాధ్యతల్ని కొనసాగిస్తారు. వారికి పాండ్యా తోడవుతాడు. రింకూ లేకపోతే రెండవ ప్రత్యామ్నాయం సంజూ శాంసన్. సంజూ దూకుడుగా ఆడే బ్యాటర్. అవసరమైతే ఇన్నింగ్స్ ప్రారంభించగల ప్లేయర్. మిడిల్ ఆర్డర్‌లో కూడా బ్యాటింగ్ చేస్తాడు. టీమ్ మేనేజ్మెంట్ బ్యాటింగ్‌ను మరింత బలోపేతం చేయాలనుకుంటే ఈ మ్యాచులో సంజూకు అవకాశం ఇవ్వవచ్చు. దీనివల్ల భారీ షాట్లు ఆడగల అదనపు బ్యాటర్ భారత్‌కు అందుబాటులోకి వస్తాడు. భారత్‌కు ఈ మ్యాచ్ కేవలం మరో లీగ్ మ్యాచ్ మాత్రమే కాదు, సెమీఫైనల్ ఆశలు సజీవంగా నిలవాంటే భారీ విజయంతో నెగ్గాలి. నెట్ రన్ రేట్‌ను మెరుగుపరుచుకోవడానికి భారీ తేడాతో గెలవాల్సి ఉంటుంది.



## ఐదో ర్యాంక్ దక్కించుకున్న ఇషాన్

ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టీమ్ఇండియా యువ సంచలనం ఇషాన్ కిషన్ గతకొన్ని రోజులుగా రాకెట్ స్పీడ్‌లో దూసుకెళ్తున్నాడు. బ్యాటింగ్ విభాగంలో గతనెల టాప్ -50లో కూడా లేని ఇషాన్, తాజా ర్యాకింగ్స్‌లో ఏకంగా టాప్ -5లోకి దూసుకొచ్చేశాడు. రెండేళ్ల తర్వాత ఇంటర్నేషనల్ క్రికెట్‌లో రీఎంట్రీలో న్యూజిలాండ్‌తో రెచ్చిపోయిన అతడు, ప్రస్తుత టీ20 వరల్డ్‌కప్‌లోనూ రాణిస్తున్నాడు. దీంతో లేటెస్ట్ ర్యాకింగ్స్‌లో ఇషాన్ మరో మూడు స్థానాలు మెరుగుపర్చుకొని ఐదో ర్యాంక్ దక్కించుకున్నాడు. మరోవైపు యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ టాప్ 5 నుంచి చోటు కోల్పోయాడు. టీ20 వరల్డ్‌కప్‌లో పేలవ ప్రదర్శన కొనసాగిస్తున్న తిలక్ తాజా ర్యాంకింగ్స్‌లో మూడు స్థానాలు దిగజారిపోయాడు. దీంతో ప్రస్తుతం అతడు ఏడో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక సౌతాఫ్రికా సెన్సేషన్ ప్లేయర్ డివాల్డ్ బ్రెవిస్ ఏకంగా 10 స్థానాలు ఎగబాకాడు. ఫలితంగా అతడు టాప్ 10లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇక టీమ్ఇండియా ఓపెనర్ అభిషేక్ శర్మ టాప్‌లోనే కొనసాగుతున్నాడు. ప్రస్తుత వరల్డ్‌కప్‌లో తిలక్ పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. వన్‌డౌన్‌లో బరిలోకి దిగుతున్నా ఇప్పటిదాకా అతడి నుంచి పెద్ద ఇన్నింగ్స్ రాలేదు. మొత్తం 5 మ్యాచ్‌ల్లో అతడు కేవలం 107 పరుగులే చేశాడు. స్ట్రైక్ రేట్ కూడా 118 మాత్రమే ఉండడం గమనార్హం. దీంతో జింబాబ్వేతో సూపర్ 8 మ్యాచ్‌లో అతడి ప్లేస్ డేంజర్‌లో పడింది. అతడిని పక్కన పెట్టేసి ఇంకో ఆటగాడికి అవకాశం ఇవ్వాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. ఇషాన్ కిషన్ ఈ టోర్నీలో రాణిస్తున్నాడు. ఇప్పటిదాకా 5 మ్యాచ్‌ల్లో 35 సగటుతో 176 పరుగులు చేశాడు. 193.41 స్ట్రైక్ రేట్‌తో 19 ఫోర్లు, 11 సిక్స్‌లు బాదాడు. ఈ వరల్డ్‌కప్‌లో భారత్ తరపున కెప్టెన్ సూర్యకుమార్ (180 పరుగులు) అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు.

## రోహిత్ రికార్డుపై కన్నేసిన పాండ్యా




భారత సీనియర్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తన తరం అత్యుత్తమ టీ20 క్రికెటర్లలో ఒకడిగా గుర్తింపు పొందాడు. బ్యాట్స్‌మన్‌గా అంతర్జాతీయ టీ20ల్లో 2000కి పైగా పరుగులు సాధించిన పాండ్యా, బౌలర్‌గా కూడా 100కి పైగా వికెట్లు పడగొట్టాడు. ఇప్పుడు ఫీల్డర్‌గా కూడా తన సత్తా చాటుతూ రోహిత్ శర్మ ఆల్‌టైమ్ రికార్డును బద్దలు కొట్టేందుకు సిద్ధమవుతున్నాడు. గత పదేళ్లలో భారత జట్టు చిన్న ఫార్మాట్‌లో అజేయ శక్తిగా ఎదిగింది. ఈ కాలంలో ఆధునిక కాలపు సూపర్‌స్టార్లను భారత క్రికెట్ ప్రపంచానికి పరిచయం చేసింది. ఆ జాబితాలో హార్దిక్ పాండ్యా పేరు ప్రత్యేకంగా చెప్పుకోవాలి. 2016లో ఆస్ట్రేలియాతో అడిలైడ్ వేదికగా జరిగిన మ్యాచ్‌తో హార్దిక్ పాండ్యా భారత్ తరఫున టీ20 ఫార్మాట్‌లో అరంగేట్రం చేశాడు. ఆ మ్యాచ్ నుంచి టీమిండియాలో కీలక సభ్యుడిగా మారాడు. అయితే గాయాల కారణంగా కొంతకాలం అతని ప్రదర్శనలకు బ్రేక్ పడింది. హార్దిక్ పాండ్యా ఇప్పటివరకు భారత్ తరపున 134 అంతర్జాతీయ ు20× మ్యాచ్‌లు ఆడాడు. ఇది మూడు ఫార్మాట్లలో అతను ఆడిన అత్యధిక మ్యాచ్‌ల సంఖ్య. బ్యాటింగ్, బౌలింగ్‌తో పాటు ఫీల్డింగ్‌లో కూడా పాండ్యా ప్రత్యేక గుర్తింపు సంపాదించాడు. భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 2024లో టీ20 క్రికెట్‌కు రిటైర్ అయ్యాడు. తన కెరీర్‌లో 159 టీ20ఐ మ్యాచ్‌లు ఆడి మొత్తం 65 క్యాచ్‌లు పట్టుకున్నాడు. ఇది భారత ఆటగాళ్లలో అత్యధిక క్యాచ్‌ల రికార్డు. 30-యార్డ్ సర్కిల్‌లో ఫీల్డింగ్ చేస్తూ సురక్షితమైన చేతుల జోడిగా రోహిత్ పేరుపొందాడు. ముఖ్యంగా యువ దశలో భారత్‌కు అతను వేగవంతమైన ఫీల్డర్‌గా గుర్తింపు పొందాడు. ప్రస్తుతం హార్దిక్ పాండ్యా 64 క్యాచ్‌లతో రోహిత్ రికార్డును అధిగమించే దశకు చేరుకున్నాడు. ఈ జాబితాలోని చాలా మంది ఆటగాళ్లు భారత క్రికెట్‌కు దీర్ఘకాలంగా సేవలందించిన సీనియర్ ప్లేయర్లు.

## పవర్‌ప్లేలో ప్రపంచ రికార్డుతో ఉగ్రతాండవం




పాకిస్తాన్ స్టార్ ఫాస్ట్ బౌలర్ షాహీన్ షా అఫ్రిది తన పాత ఫామ్‌కు తిరిగొచ్చినట్లు కనిపిస్తోంది. ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 వరల్డ్ కప్ 2026 సూపర్-8 మ్యాచ్‌లో పవర్‌ప్లేలోనే అద్భుతంగా బౌలింగ్ చేసి మ్యాచ్ ఆరంభంలోనే ఇంగ్లాండ్‌ను షాక్‌కు గురి చేశాడు. మూడు ఓవర్లలో మూడు వికెట్లు తీసి, వరల్డ్ రికార్డ్‌ను కూడా తన పేరిట రాసుకున్నాడు. ఇంగ్లాండ్ 165 పరుగుల లక్ష్యంతో చేజింగ్‌కు దిగిన వేళ, మ్యాచ్‌కు ముందు పేలవ ఫాంతో కనిపించిన షాహీన్ అఫ్రిది, ఇంగ్లాండ్ బ్యాటర్లను క్రీజ్‌పై నిలబడటం కూడా కష్టంగా మారేలా బౌలింగ్ చేశాడు. తొలి బంతి నుంచే పాత షాహీన్ అవతారం కనిపించింది. సెమీఫైనల్ కలతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను పవర్‌ప్లేలోనే షాహీన్ అఫ్రిది ఛిన్నాభిన్నం చేశాడు. తొలి ఓవర్ వేసిన షాహీన్, మొదటి బంతికే ఫిల్ సాల్ట్‌ను ఔట్ చేశాడు. టీ20 అంతర్జాతీయాల్లో తొలి బంతికే అత్యధిక వికెట్లు తీసిన రికార్డ్ ఇప్పటికే అతని పేరిట ఉంది.

## నేడు చెన్నై వేదికగా జింబాబ్వేతో మ్యాచ్



### టీం ఇండియా తుది జట్టులో కీలక మార్పులు
### సంజు శాంసన్ జట్టులోకి వచ్చే అవకాశాలు
### ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ తుది జట్టులోకి!

టీ20 ప్రపంచ కప్ సెమీ ఫైనల్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే జింబాబ్వేపై భారీ విజయం టీం ఇండియాకు అనివార్యం. ఈ కీలక మ్యాచ్ కోసం భారత జట్టులో మూడు మార్పులు చోటు చేసుకోనున్నాయి. తిలక్ వర్మ స్థానంలో సంజు శాంసన్, వాషింగ్టన్ సుందర్ స్థానంలో అక్షర్ పటేల్, రింకు సింగ్ స్థానంలో కుల్దీప్ యాదవ్ ఆడే అవకాశం ఉంది. రింకు వ్యక్తిగత కారణాలతో ఇంటికి వెళ్లడంతో సందిగ్ధత నెలకొంది. టీ20 ప్రపంచ కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన టీం ఇండియా ప్రస్థానం ఉత్కంఠగా మారింది. ప్రతి మ్యాచ్ చావో రేవో అన్నట్లుగా మారడంతో జట్టు సెమీ ఫైనల్ చేరాలంటే కేవలం గెలుపుతో పాటు అదృష్టం కూడా తోడవ్వాలి. ముఖ్యంగా దక్షిణాఫ్రికా చేతులో ఎదురైన 76 పరుగుల ఘోర పరాజయం భారత్ నెట్ రన్ రేట్‌ను మైనస్‌లోకి నెట్టేసింది. ఈ పరిస్థితుల్లో భారత జట్టుకు గండం గట్టెక్కాలంటే జింబాబ్వేపై సాధారణ విజయం సరిపోదు. ఒక భారీ విధ్వంసం సృష్టించి, జింబాబ్వేను చిత్తుగా ఓడించి రన్ రేట్‌ను గణనీయంగా పెంచుకోవాల్సిన అవసరం ఉంది. అప్పుడే వెస్ట్ ఇండీస్‌తో జరిగే చివరి పోరులో కూడా భారత్‌కు అవకాశం ఉంటుంది. ఈ కీలకమైన డూ ఆర్ డై మ్యాచ్ గురువారం, 26వ తేదీన చెన్నైలోని వేదికగా జింబాబ్వేతో జరగనుంది. ఈ మ్యాచ్ కోసం టీం ఇండియా తుది జట్టులో మూడు కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ మార్పులు జట్టు బలాన్ని పెంచి, విజయావకాశాలను మెరుగుపరుస్తాయని భావిస్తున్నారు. మొదటి మార్పుగా, ఫామ్ లేమితో గత కొంతకాలంగా సతమతమవుతున్న తిలక్ వర్మ స్థానంలో సంజు శాంసన్ జట్టులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. సంజు శాంసన్ బ్యాటింగ్‌లో స్థిరత్వాన్ని, దూకుడును తీసుకురాగలడని భావిస్తున్నారు. రెండవ మార్పుగా, వాషింగ్టన్ సుందర్ స్థానంలో ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ తుది జట్టులో చేరవచ్చు. అక్షర్ పటేల్ తన స్పిన్ బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లోనూ కీలక పరుగులు చేయగలడు. మూడవ, అత్యంత కీలకమైన మార్పు రింకు సింగ్‌కు సంబంధించింది. రింకు సింగ్ కుటుంబ అత్యవసర పరిస్థితుల కారణంగా హుటాహుటిన జట్టును వీడి ఇంటికి వెళ్ళిపోయినట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

## సచిన్ విషయంలో తప్పు చేశాను

### • అంపైర్ స్టీవ్ బక్నర్ కీలక ప్రకటన




క్రికెట్ చరిత్రలో అత్యంత వివాదాస్పద నిర్ణయాలలో ఒకటి మరోసారి హాట్ టాపిక్ అవుతోంది. అందుకు కారణం సచిన్ విషయంలో తాను తప్పు చేశానని అంపైర్ స్టీవ్ బక్నర్ స్వయంగా అంగీకరించారు. 2003-04 ఆస్ట్రేలియా పర్యటనలో బ్రిస్బేన్ టెస్టులో క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్‌ను స్టీక్ బక్నర్ ఎల్బీడబ్ల్యూ అవుట్‌గా ప్రకటించిన ఘటన అభిమానులకు నేటికీ గుర్తుంది. అయితే 22 ఏళ్ల తర్వాత ఆ మ్యాచ్ అంపైర్ స్టీవ్ బక్నర్ తొలిసారిగా సచిన్ ఎల్బీడబ్ల్యూ నిర్ణయం తప్పని బహిరంగంగా అంగీకరించారు. 79 ఏళ్ల బక్నర్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఆ రోజు బంతి స్టంప్స్‌ను తాకడం లేదని, తాను సచిన్‌ను ఔట్ ఇచ్చి ఉండాల్సింది కాదన్నారు. ఆయన చేసిన ఈ ప్రకటనతో రెండు దశాబ్దాలుగా పలుమార్లు కొనసాగిన చర్చకు తెరపడింది. జీవితంలో కొన్ని తప్పులు జరుగుతాయని, సచిన్ విషయంలో తాను చేసిన తప్పును అంగీకరిస్తున్నానని బక్నర్ స్పష్టం చేశారు. 2003-04లో బ్రిస్బేన్‌లో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ జాసన్ గిలెస్పీ వేసిన ఒక బంతిని సచిన్ వదిలేయడానికి ప్రయత్నించాడు. ఆ క్రమంలో బంతి సచిన్ ప్యాడ్లకు తగిలింది. ఆస్ట్రేలియా ఆటగాళ్లు గట్టిగా అప్పీల్ చేయడంతో అంపైర్ స్టీవ్ బక్నర్ ఆ అప్పీల్‌ను అంగీకరిస్తూ వేలెత్తి సచిన్‌ను ఔట్ అని ప్రకటించారు. ఆ సమయంలో సచిన్ కేవలం 3 పరుగుల వద్ద బ్యాటింగ్ చేస్తున్నాడు. తరువాత టీవీ రిప్లేలో బంతి స్టంప్స్ పైనుంచి వెళ్తున్నట్లు స్పష్టంగా కనిపించింది. కామెంటరీ బాక్స్‌లో ఉన్న దిగ్గజ వ్యాఖ్యాత టోనీ గ్రేగ్ కూడా దీనిని చెత్త నిర్ణయంగా పేర్కొన్నారు. ఇది చాలా దారుణమైన నిర్ణయం. నిర్ణయం తీసుకునే ముందు బంతి లైన్, బౌన్స్‌ను అంపైర్ బక్నర్ గమనించి ఉండాల్సింది అని ఆయన వ్యాఖ్యానించారు. ఆ రోజుల్లో డిఆర్ఎస్ వ్యవస్థ అందుబాటులో లేదు. అందువల్ల అంపైర్ నిర్ణయమే ఫైనల్ అని భావించేవారు. ఈ ఒక్క నిర్ణయం క్రికెట్ ప్రపంచంలో పెద్ద వివాదాన్ని సృష్టించింది. సచిన్‌కు వ్యతిరేకగా బక్నర్ గతంలో కూడా తప్పుడు నిర్ణయాలు తీసుకున్నారని చాలా మంది భారత అభిమానులు నమ్మేవారు. బ్రిస్బేన్ టెస్ట్ లాంటి ఎన్నో ఘటనల్ని టీమిండియా ఫ్యాన్స్ ఎన్నటికీ మరిచిపోరు. సోషల్ మీడియా వచ్చిన తర్వాత ప్రతి పెద్ద మ్యాచ్ సమయంలోనూ సచిన్ కు వ్యతిరేకంగా బక్నర్ ఇచ్చిన నిర్ణయాలపై తరచుగా చర్చ జరిగేది.

# ఊపేస్తున్న నాని ఆయా షేర్ సాంగ్




ప్రస్తుతం సోషల్ మీడియాలో నేచురల్ స్టార్ నాని 'ఆయాషేర్' మేనియా ప్రకంపనలు సృష్టిస్తోంది. తన రాబోయే చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి విడుదలైన ఈ స్పెషల్ సాంగ్ అటు టాలీవుడ్‌తో పాటు ఇటు డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్‌లో రికార్డులను తిరగరాస్తోంది. ఈ పాటలో నాని చూపించిన మాస్ ఎనర్జీ మరియు సిగ్నేచర్ స్టెప్పులు చూస్తుంటే, ఆయన గత పవర్‌ఫుల్ పాత్రల ప్రభావాన్ని కూడా ఇది మించిపోయిందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. మరోవైపు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం నుంచి 'ఔరా ఆఫ్ ఉస్తాద్' పాట కూడా ఇటీవలే విడుదలైంది. మొదట్లో ఈ పాట ట్రెండింగ్‌లో నిలిచినప్పటికీ, నాని 'ఆయాషేర్' వచ్చిన తర్వాత సీన్ పూర్తిగా మారిపోయింది. విడుదలైన కొన్ని గంటల్లోనే 'ఆయాషేర్' పాట 'ఉస్తాద్'ను వెనక్కి నెట్టి మ్యూజిక్ సెక్షన్‌లో టాప్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది. దీంతో 'ఆయాషేర్ దెబ్బకి ఉస్తాద్ ఔరా గల్లంతయింది' అంటూ అభిమానులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ పాటకు కాసర్ల శ్యామ్ అదిరిపోయే సాహిత్యం అందించారు. ఇప్పటికే ఈ పాటపై వేల సంఖ్యలో రీల్స్ వస్తుండగా, సెలబ్రిటీల నుండి సామాన్యుల వరకు అందరూ నాని మాస్ స్టెప్పులను అనుకరిస్తూ వీడియోలు పోస్ట్ చేస్తున్నారు. మిలియన్ల కొద్దీ వ్యూస్‌తో ఈ పాట ప్రస్తుతం ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది.



# కొత్త తిరుపతిని చూస్తారు

## : దర్శకుడు అజయ్ భూపతి

'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' వంటి వైవిధ్యభరితమైన చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అజయ్ భూపతి, ఇప్పుడు తన తదుపరి చిత్రం 'శ్రీనివాస మంగాపురం' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే ఈ సినిమా గురించి ఆసక్తికరమైన అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు అజయ్. ఈ సినిమా ద్వారా ప్రపంచానికి తెలిసిన ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతిలోని మరో కోణాన్ని, ఇప్పటివరకు ఎవరూ చూడని సరికొత్త పార్శ్వాన్ని ప్రేక్షకులకు పరిచయం చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. మీరు ఇప్పటివరకు చూడని తిరుపతిని చూపిస్తాను.. సిద్ధంగా ఉండండి' అంటూ ఆయన చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం ద్వారా సూపర్ స్టార్ కృష్ణ మనవడు జయకృష్ణ ఘట్టమనేని టాలీవుడ్‌కు హీరోగా పరిచయం అవుతుండటం విశేషం. ఆయన సరసన ప్రముఖ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్టును వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ మరియు సి.కె. పిక్చర్స్ వంటి దిగ్గజ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం తిరుపతి నేపథ్యంలో అజయ్ భూపతి శైలిలో ఎంత 'రా' అండ్ 'రస్టిక్'గా ఉండబోతుందో అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# తమిళ మూవీలో వైష్ణవి చైతన్య

తెలుగులో ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన బేబి సినిమాతో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది వైష్ణవి చైతన్య . ఈ భామ ప్రస్తుతం ఆనంద్ దేవరకొండతో మరో సినిమా చేస్తూ బిజీగా ఉంది. కాగా ఈ బ్యూటీ ఇక తమిళంలో కూడా తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అయిందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. వైష్ణవి చైతన్య, పాపులర్ కోలీవుడ్ కంపోజర్ కమ్ యాక్టర్ జీవీ ప్రకాశ్ కుమార్ హీరోగా తెరకెక్కబోతున్న సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తాజా కథనాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ భామ ఇప్పటికే తమిళంలో అజిత్ కుమార్ నటించిన వలిమైలో కామియో రోల్‌లో మెరిసింది. ఇదే నిజమైతే వైష్ణవి చైతన్యకు తమిళంలో హీరోయిన్‌గా తొలి సినిమా ఇదే కానుంది. మొత్తానికి వైష్ణవి చైతన్య బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లతో సౌతిండియన్ ఫిలిం ఇండస్ట్రీలో తనకంటూ స్పెషల్ ఐడెంటిటీ తెచ్చుకోవాలనే ప్రయత్నంలో బిజీగా ఉన్నట్టు తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది. రానున్న రోజుల్లో వైష్ణవి చైతన్య నుంచి ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి.

-----



# మార్చి 4న ఆహాలోకి ఓంశాంతి శాంతి శాంతిః



తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' ఓటీటీలోకి రాబోతుంది. ఇటీవలే ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం డిజిటల్ వేదికగా రాబోతున్నట్లు తాజాగా ప్రకటించింది. మలయాళంలో సంచలన విజయం సాధించిన 'జయ జయ జయ జయ హే' చిత్రానికి అధికారిక రీమేక్‌గా తెరకెక్కిన ఈ సినిమా, మార్చి 4 నుంచి ప్రముఖ తెలుగు ఓటీటీ ఎ÷–లాట్‌ఫారమ్ 'ఆహా'లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. అయితే ఆహా గోల్డ్ సబ్‌స్క్రైబర్లకి మాత్రం ఒకరోజు ముందుగానే అందుబాటులోకి రాబోతున్నట్లు తెలిపింది. ఏఆర్ సజీవ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో భర్త వేధింపులను ఎదిరించి తన ఆశయాల కోసం పోరాడే ఇల్లాలు ప్రశాంతి పాత్రలో ఈషా రెబ్బా, ఆమె భర్త ఓంకార్ నాయుడుగా తరుణ్ భాస్కర్ నటించారు. జనవరి 30న థియేటర్లలో విడుదలైన ఈ మూవీలో బ్రహ్మాజీ, రోహిణి, శివన్నారాయణ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు.

-------



# దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి

## తమన్నా భాటియా వెల్లడి

నటీనటులు
ఇండస్ట్రీలో వరుస
అవకాశాలు ఉన్నప్పుడే వేరే ఆదాయ మార్గాలు చూసుకోవాలని నటి తమన్నా  అన్నారు. లేదంటే తర్వాత చాలా ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. 15 ఏళ్ల వయసులో పరిశ్రమలోకి వచ్చిన తమన్నా 21 సంవత్సరాల నుంచి అగ్ర హీరోల సరసన నటిస్తూ మెప్పిస్తున్నారు. కొత్తగా నగల వ్యాపారాన్ని కూడా ప్రారంభించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ తన తండ్రి నుంచి ఆర్థిక ప్రణాళికలు నేర్చుకున్నట్లు తెలిపారు. నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నే చూసుకున్నారు. నాకు ఎంతో మద్దతు ఇస్తూ.. మార్గనిర్దేశర చేశారు. ఇప్పుడు నేను జాగ్రత్తలు తీసుకుంటూ రియల్ ఎస్టేట్, నగల వ్యాపారాలతో పాటు ఎన్నో రంగాల్లో పెట్టుబడులు పెట్టాను. అవే నాకు భవిష్యత్తులో ఉపయోగపడతాయి. నేను ఇలా ఆలోచించడానికి నా తండ్రే కారణం. ఆయనే వల్లే ఈ క్రమశిక్షణ నేర్చుకున్నాను. అందరికీ ఈ విషయంలో దూరదృష్టి అవసరం. ముఖ్యంగా ఇండస్ట్రీలో ఉన్నవారు అవకాశాలు ఉన్నప్పుడే సరైన మార్గాల్లో డబ్బు ఆదా చేసుకోవాలి. దాన్ని పెంచుకునే దారులు కనిపెట్టాలి. లేదంటే చివరకు ఏమీ మిగలదు' అని తమన్నా అన్నారు. ఇక ఈ ఏడాది తమన్నా వరుస ప్రాజెక్ట్‌లతో సందడి చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సిద్దార్థ్ మల్హోత్రాతో కలిసి ఆమె నటించిన 'వివాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' మే15న విడుదల కానుంది. అలాగే అజయ్ దేవ్‌గణ్, సంజయ్‌దత్ నటిస్తోన్న 'రేంజర్'లో తమన్నా కూడా కీలక పాత్రలో కనిపిస్తున్నట్లు సమాచారం.

------------



# టాలీవుడ్‌లోకి హాలీవుడ్ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ

## అన్నపూర్ణలో ప్రారంభించిన దర్శకధీరుడు జక్కన్న

తెలుగు సినీ ఇండస్ట్రీలో సాంకేతికత కొత్త పుంతలు తొక్కడానికి సిద్ధమైంది. ఇప్పటికే పాన్‌ఇండియా సినిమాలతో దూసుకెళ్తున్న తెలుగు సినీ పరిశ్రమలో టెక్నాలజీపరంగా సరికొత్త అడుగుపడింది. 'అవతార్' సహా ఎన్నో హాలీవుడ్ సినిమాలను మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ సాయంతో తీస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకూ తెలుగు మేకర్స్ ఈ సాంకేతికత కోసం ఇతర దేశాలపై ఆధారపడాల్సి వచ్చేది. ఇప్పుడు హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఈ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఎంఅండ్ఎం క్యాప్ ల్యాబ్‌ను బుధవారం ఆవిష్కరించారు. మహేశ్‌బాబు కథానాయకుడిగా రూపొందిస్తున్న 'వారణాసి'లోని కీలక సన్నివేశాలను అక్కడ తీసినట్లు తెలిపారు. అన్నపూర్ణా స్టూడియోస్, శోభు యార్లగడ్డ మిహిరా విజువల్ ల్యాబ్స్, హాలీవుడ్ కంపెనీ యానిమాట్రిక్ ఫిల్మ్ డిజైన్ సంయుక్తంగా ఈ సాంకేతికతను అందుబాటులోకి తెచ్చాయి. గతంలో అన్నపూర్ణ స్టూడియోస్‌లోనే ఏర్పాటు చేసిన 'డాల్బీ సినిమా ప్రాసెస్' సౌకర్యాన్ని రాజమౌళి ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ స్టూడియో కూడా ఆయన చేతుల మీదుగానే ప్రారంభమైంది. ఈ సందర్భంగా జక్కన్న మాట్లాడుతూ.. అంతర్జాతీయ సినీ నిర్మాణ సంస్థలకు భారత్ నుంచే అత్యుత్తమ సాంకేతిక నిపుణులు వెళ్తున్నారు. అయితే, ఆ అధునాతన సౌకర్యాలు మాత్రం మనకు ఉండటం లేదు. 'బాహుబలి', 'ఈగ' వంటి సినిమాలు తీస్తున్నప్పుడు మనకు గనుక మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ సౌకర్య ఉంటే ఇంకా ఉత్తమంగా ఎలా చేయొచ్చా? అనుకునేవాడిని. ఇప్పుడు ఇది మనకు అందుబాటులోకి వచ్చింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613